సంచలన వార్తలకు
# నేడు
TELUGU DAILY
www.nedudailynews.com
మంగళవారం-14.1.2025 | హైదరాబాద్ సంపుటి -2 సంచిక-263 | పేజీలు -8 వెల: రూ.2

సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం నేడు ఆఫీసుకు సెలవు. బుధవారం సంచిక వెలవడదు. గురువారం పునర్దర్శనం ఎడిటర్



# భక్తజన సంద్రం
## మహాకుంభమేళాకు శ్రీకారం

- దేశవిదేశాల నుంచి తరలి వస్తున్న భక్తులు
- ఏర్పాట్లపై విదేశీ భక్తుల కితాబు • భక్తులకు ప్రధాని మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ శుభాకాంక్షలు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.2లక్షల కోట్ల ఆదాయం!

ప్రయాగ్‌రాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక పండగ ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం ప్రారంభమైంది. గంగా, యమున, సరస్వతి సంగమించే పవిత్ర త్రివేణి సంగమంలో ఉదయం 5.15 గంటలకు తొలుత పీఠాధిపతులు, నాగ సాధువుల షాహీ(రాజ) స్నాన వేడుకతో మ హా కుంభమేళాకు అంకురార్పణ జరిగింది. పుష్య పౌర్ణమి సందర్భంగా సోమవారం ఘనంగా ప్రారంభమైన మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తారు.
దీంతో తీర్థరాజ్‌గా పేరొందిన ప్రయాగ్ రా జ్ జన సంద్రాన్ని తలపిస్తోంది. పుష్య పౌర్ణమికి ఉన్న విశిష్ఠత దృష్ట్యా తొలి రోజు భక్తులు పెద్ద ఎత్తున పెద్ద అమృత స్నానాలు ఆచరించారు. మొ దటి రోజు సుమారు 1.౬౫కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేశారు.
భక్తుల పూజాది కార్యక్రమాలతో తీర్థరాజ్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహాకుంభ మేళా సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఎక్స్ వే దికగా శుభాకాంక్షలు తెలిపారు. 'భారతీయ విలువలు, సంస్కృతిని గౌరవించే కోట్లాది మం దికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు.

2



# ప్రపంచవేదికపై ఫ్యూచర్ సిటీ



- తొలి ఏడాదే భారీగా పెట్టుబడులు రాక
- స్పష్టంచేసిన సీఎం రేవంత్‌రెడ్డి • సీఎం దావోస్ టూర్ నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమాలోచనలు • ఈ నెల16 నుంచి 19 వరకు సింగపూర్.. 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటన

హైదరాబాద్, నేడున్యూస్: ఫ్యూచర్ సిటీగా వెలుగొందు తున్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ఉన్న సానుకూలతలను దావోస్‌లో ప్రపంచ వేదికపై పరిచయం చేద్దామని, ఇందుకోసం అధికారులు సన్నద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నా రు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి పరిశ్రమల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించా రు.
జనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతిపై అధికారులతో సమాలోచనలు చేశారు. గతేడాది ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి? అవి ఏయే దశలో ఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.
తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టినట్టు చెప్పారు. దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నట్టు సీఎం వివరించారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు.

### పెట్టుబడులపై సీఎం సంతృప్తి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రా ష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని సీఎం పేర్కొన్నారు. వచ్చిన పెట్టుబడులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతేడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పం దాల గురించి అధికారులు సీఎంకు వివరించారు. గతేడాది రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చినట్టు చెప్పారు.
దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని, వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని చెప్పా రు. ఇందులో పది ప్రాజెక్టులు

2

# 4 పథకాలు.. రూ.45వేల కోట్లు
## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, నేడున్యూస్:గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించే నాలుగు సంక్షేమ పథకాలకు రూ.45 వేల కోట్ల నిధులను ఖర్చు చేయబోతుందని డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డితో క లిసి సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మా ట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ళకు రూ .22 వేల 500 కోట్లు, రైతు భరోసా పథకానికి రూ. 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.2వేల కోట్లు, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేస్తున్నామ ని అన్నారు. ఈ నాలుగు కొత్త పథకాల అమలులో ఎక్కడ ఎవరికీ సందేహాలు అవసరం లేదని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సంబంధించి విధి విధానాలు లోతుగా చర్చించిన తర్వాతే కేబినెట్ ప్రకటన చేసిందని తెలిపారు.







# పసుపు రైతులకు గుడ్‌న్యూస్

- నెరవేరిన నిజామాబాద్ రైతుల పసుపు బోర్డు కల
- ఫలించిన ఎంపీ ధర్మపురి అర్వింద్ కృషి • నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్

నిజామాబాద్: తెలంగాణలోని పసుపు రైతుల చిరకాల కోరిక నెరవేరింది. ఎన్నికలకే పరిమితం అయ్యిందనుకున్న పసుపు బోర్డు ఏర్పాటు ఎట్టకేలకు సాకారం అయ్యింది. నిజామాబాద్ జిల్లాకేంద్రంగా జాతీయ పసుపు బోర్డు కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకట న వెలువడింది.

2



# సంక్రాంతి సంబురాల్లో...
## న్యూఢిల్లీలో జరిగిన వేడుకకు హాజరైన ప్రధాని మోదీ
## స్వాగతం పలికిన కిషన్‌రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని
## భారీగా తరలివచ్చిన తెలుగు ప్రముఖులు

హైదరాబాద్, నేడున్యూస్:దేశ రాజధాని ఢిల్లీలోనూ సంక్రాంతి సంబురాలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఢిల్లీలోని ఆయన నివాసంలో సంక్రాంతి వేడుకలకు ప్రధాని మోదీతోపాటు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతిరాదిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజ య్, సతీశ్‌చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ, సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడెం నగేశ్, బాలశౌ రి, అనురాగ్ ఠాకూర్, సహా పలువురు తెలంగాణ, ఏపీ, జాతీయ బీజేపీ నేతలు భారీగా వేడుకలకు హాజరయ్యారు.
కేంద్ర మంత్రి నివా సానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్‌రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా

2

# పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

- హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న కరీంనగర్ పోలీసులు • కలెక్టరేట్‌లో ఎంఎల్‌ఏ సంజయ్‌తో దురుసు ప్రవర్తనపై మూడు కేసులు నమోదు • నేడు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్న పోలీసులు

హైదరాబాద్, నేడున్యూస్:జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనుచితంగా ప్రవర్తించారని ఆది వారం రాత్రి రెవెన్యూ డివిజనల్ అధి కారి మహేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు మల్లేశం, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పీఏ కత్త రోజు వినోద్‌కుమార్ వేర్వేరుగా కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సోమవారం రాత్రి హైద రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో కౌశిక్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని కరీంనగర్‌లోని పోలీస్ శిక్షణా కేంద్రానికి తరలించారు. మంగళవారం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచనున్నారు. కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను ఖండిస్తూ మరోవైపు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయరవీందర్ సింగ్ కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తుండగా,

2



## కులగణన సర్వే ఆధారంగా
# కొత్త రేషన్‌కార్డులు

- ఈ నెల 26 నుంచి రేషన్‌కార్డుల మంజూరుకు ఉత్తర్వులు జారీ చేసిన పౌరసరఫరాల శాఖ • ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శించి చదివి వినిపించి చర్చించిన తర్వాతే..

హైదరాబాద్, నేడున్యూస్:కొత్త రేషన్‌కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసింది. ఈనెల 26 నుంచి రేషన్ కార్డుల మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేసింది. రేషన్ కార్డుల అర్హత ప్రమాణాల పరిశీలనకు ఇప్పటికే

2





# పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

పోలీసులు వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు.
ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆదివారం కరీంనగర్‌లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డుల సన్నాహక సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్‌సంజయ్‌తో వాగ్వాదానికి దిగారు.

**మరికొన్ని కేసులు..**

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో మరో మూడు ఫిర్యాదులు అందాయి. సినీ పరిశ్రమ నుంచి రూ.500 కోట్లు వసూలు చేసి సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చారని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సింగిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. కాంగ్రెస్ పార్టీ నేతలతో కౌశిక్‌రెడ్డి అనుచితంగా ప్రవర్తించారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హుజురాబాద్‌లోనూ అక్కడి కాంగ్రెస్ నాయకులు పోలీసులను ఆశ్రయించి ఎమ్మెలే కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు.

**ఎమ్మెల్యే సంజయ్ స్టేట్‌మెంట్ రికార్డ్**

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే సంజయ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.
ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి
కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి పనులపై ఆదివారం జరిగిన సమీక్ష సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనుచితంగా ప్రవర్తించారని, సదరు ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సోమవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు హైదరాబాద్‌లో స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో తనను కౌశిక్‌రెడ్డి దూషించారని పేర్కొన్నారు. స్పందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ వెంటనే ఘటనపై నివేదికను తెప్పించుకుంటానని, ఆ తర్వాత తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**కౌశిక్‌రెడ్డి అరెస్టు దుర్మార్గం**

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రోజుకో బీఆర్ఎస్ నేతను అన్యాయంగా అరెస్ట్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే సీఎం దిగజారుడు పనులకు దిగుతున్నారని మండిపడ్డారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో రుణమాఫీని ఎగ్గొట్టారని, దళితబంధుకు పాతరేశారని విమర్శించినందుకే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిను అరెస్ట్ చేయిస్తున్నారని దుయ్యబట్టారు.

**అరెస్టును ఖండిస్తున్నాం:హరీశ్**

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు సోమవారం రాత్రి 'ఎక్స్'లో పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకే కౌశిక్‌రెడ్డిపై కేసులు బనాయించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, కాంగ్రెస్ నేతలు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు.

# బీబీసీ ప్రక్షాళన

- భారత్ బైబిల్ సొసైటీలో అక్రమాలపై సభ్యుల ఆగ్రహం
- త్వరలో సొసైటీ సభ్యుల సమావేశం
- నేడు కథనాలపై స్పందించిన బోర్డు సభ్యులు

మేడ్చల్, నేడు న్యూస్: భారత్ బైబిల్ కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై నేడు దినపత్రిక ప్రచురించిన కథనాలపై ఆ కళాశాల సొసైటీ సభ్యులు స్పందించారు. కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్చించి ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకోసం ఈనెల 15న సొసైటీ సభ్యుల సమావేశ నిర్వహించి కళాశాలలో జరుగుతున్న అక్రమాలకు పులిస్టాప్ పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇందుకోసం సొసైటీ చైర్మన్ జెడి మోజెస్ బెంగళూరు నుండి ఈనెల 15న రానున్నట్లు తెలిసింది. సొసైటీ సభ్యులకు తెలపకుండా ఏకపక్ష నిర్ణయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని, కళాశాలలో జరుగుతున్న ఇతర అక్రమాలపై చర్చించడానికి ఈ నెల 15న సొసైటీ సభ్యుల సమావేశం జరుగనున్నట్లు సమాచారం. ఒక మతపరమైన సమస్త పట్ల ప్రతిరోజు ఆరోపణలు రావడం శోచనియమమని, వాటికి పులిస్టాప్ పెట్టేందుకే సొసైటీ సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.

**కోట్ల ఆస్తులపై కన్ను?**

సొసైటీకి ప్రజలు ఇచ్చిన విరాళాలతో కొన్న కోట్ల రూపాయల ఆస్తుల విలువగల భూముల విషయంలో సమస్త వ్యవస్థాపకులు జీవరత్నం, ఆయన తమ్ముడు, మాజీ డైరెక్టర్ సామ్యూల్ బూరగ మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుతో సొసైటీలో విభేదాలు వీధిన పడ్డాయని ఆరోపణలు ఉన్నాయి. మాజీ డైరెక్టర్ సామ్యూల్ బురుగ అవినీతి ఆరోపణలకు పాల్పడ్డాడని, కోట్ల రూపాయలు వెనుకేసుకున్నాడు అంటూ వ్యవస్థాపకులు జీవరత్నం అనుచరులు సామ్యూల్ బురుగకు వ్యతిరేకంగా కరపత్రాలు విడుదల చేశారు. ఇది అప్పట్లో సంచలనంగా మారింది. 2019లో జీడిమెట్ల లోని పాత క్యాంపస్ భవనంతో పాటు 20 గుంటల స్థలాన్ని అమ్మేందుకు ప్రయత్నం చేశారని అడ్వాన్స్ గా 20 లక్షలు కూడా తీసుకున్నారని దీనిని వ్యవస్థాపకులు జీవరత్నం అడ్డుకోవడంతో అప్పటి నుంచి ఆస్తుల గొడవలు ఆరంభమయ్యాయని విమర్శలు ఉన్నాయి.. అడ్వాన్స్ తీసుకుని 20 లక్షలు తిరిగి ఇచ్చేయడంతో కొంత గొడవలు సద్దుమణిగాయని తెలుస్తుంది. ఇదేవిధంగా 2023లో సామ్యూల్ బురుగ సికింద్రాబాద్ లో సొసైటీకి చెందిన 80 లక్షల విలువైన భవనాన్ని తప్పుడు కాగితాలతో, దొంగ సంతకాలతో సొసైటీలో తీర్మానం లేకుండా అమ్మేసి కేవలం 18 లక్షలే వచ్చాయని డబ్బును వెనకేసుకున్నాడని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇవే కాకుండా మరో రెండు కోట్ల ను కమిటీ సభ్యులకు తెలియకుండా తీసుకున్నాడని విమర్శలు ఉన్నాయి. అయితే ఈ ఆరోపణల పైన వ్యవస్థాపకులు జీవరత్నం అనుచరులు కరపత్రాలు తయారుచేసి కళాశాలలో అందరికీ పంపిణీ చేశారని తెలిసింది.




**కొత్త డైరెక్టర్ ఏమంటారు?**

పాత డైరెక్టర్ సామ్యూల్ బురగ స్థానంలో వచ్చిన జాబ్ రెడ్డి సైతం ఆయన దారిలోనే నడుస్తున్నారని సొసైటీ సభ్యులు ఒకరు ఆరోపించారు. నాలుగు ఎకరాలలో క్రికెట్ గ్రౌండ్ తయారు విషయంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే తయారు చేశారని, సొసైటీ సభ్యులు సూచించిన సూచనలకు విరుద్ధంగా క్రికెట్ గ్రౌండ్ ను తయారుచేసి కమర్షియల్ యాక్టివిటీస్‌కు వాడుతున్నారని విమర్శించారు. ఇది సొసైటీ బైలాస్ ప్రకారం విరుద్ధమని, అయినా సొసైటీ సభ్యుల సూచనలను లెక్కచేయకుండా క్రికెట్ గ్రౌండ్‌ను తయారు చేశారని ఆరోపించారు.

**ఉద్యోగుల తొలగింపు**

కళాశాలలో పనిచేసే ఉద్యోగుల తొలగింపు విషయంలో సొసైటీ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్న వారి వయసు 60 ఏళ్లు దాటినప్పటికీ వారి జోలికి వెళ్లకుండా ఇతరులకు వయసు దాటింది అంటూ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇది కూడా సొసైటీ బైలాస్ ప్రకారం విరుద్ధమని , ఈ ఆరోపణలపై చర్చించి ప్రక్షాళన దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సొసైటీ సభ్యులు యోచిస్తున్నట్లు తెలిసింది.

**అనాధ యువతి?**

భారత్ బైబిల్ కళాశాలకు చెందిన అనాధ యువతి కి జరిగిన అన్యాయం పైన సైతం సొసైటీ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అనాధ యువతికి అన్యాయం జరిగినట్లు సొసైటీ సభ్యులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో అనాధ యువతకి వెసులుబాటు కల్పించాలని నిర్ణయం తీసుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది.



# సంక్రాంతి సంబురాల్లో...

కిషన్‌రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు నోరూరించే తెలంగాణ వంటకాలను రుచి చూపించారు.

**కిషన్‌రెడ్డి ఇంట్లో అద్భుత కార్యక్రమం: మోదీ**

''దేశమంతటా ప్రజలు సంక్రాంతిని, పొంగల్‌ను ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. ఇది మన సంస్కృతి, వ్యవసాయ సంప్రదాయాల్లో అంతర్భాగమైన వేడుక'' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రజలకు మంచి ఆరోగ్యం, ఆనందమయ జీవనం లభించాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ఆయన ఎక్స్ వేదికగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా తన మంత్రివర్గ సహచరుడు కిషన్‌రెడ్డి ఇంట్లో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించినట్లు మోదీ తెలిపారు

# జైళ్లలో అగరబత్తుల తయారీ!

హైదరాబాద్: ఆలయాల్లో పూజలకు వినియోగించిన పుష్పాలతో తిరుమల తిరుపతిలో అగరబత్తీలు తయారు చేస్తున్నారు. అదే తరహాలో తెలంగాణలోనూ అగరుబత్తీలు తయారు చేస్తున్నారు. అయితే, వీటిని తయారు చేస్తున్నది ప్రైవేటు వ్యక్తులో, సంస్థలో కాదు.. జైళ్ల శాఖ!! ఈ అగరుబత్తీలను ఖైదీలతో తయారు చేయిస్తోంది. ఇప్పటికే పలు సబ్బులు, షాంపూలు, ఫినాయిల్ వంటి గృహోపయోగ వస్తువులు, ఫర్నిచర్, పుస్తకాలు, ఇతర వస్తువుల్ని జైళ్ల శాఖ తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తోంది. మార్కెట్‌లో లభించే వస్తువుల కంటే ధర తక్కువగా ఉండడం, నాణ్యంగా ఉండడంతో జైళ్ల శాఖ ఉత్పత్తులకు మార్కెట్‌లో డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలోనే జైళ్ల శాఖ అధికారులు అగరబత్తుల తయారీకి కూడా శ్రీకారం చుట్టారు. అది కూడా రసాయనాలు, ఇతర వస్తువులతో కాకుండా ఆలయాల్లో పూజలకు ఉపయోగించిన పూలను సేకరించి వాటి ద్వారా అగరబత్తులు తయారు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా జైల్లో అగరబత్తుల తయారీ యూనిట్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. స్థానిక ఆలయాల నుంచి సేకరించిన పుష్పాలతో అగరబత్తులు తయారు చేస్తున్నారు.
త్వరలోనే వాటిని మార్కెట్‌లో విక్రయించనున్నారు. ఇతర ఉత్పత్తుల మాదిరిగానే అగరబత్తుల్ని సైతం ఖైదీలతో తయారు చేయిస్తున్నారు. ఇందుకోసం దేవాదాయ శాఖ సహాయ సహకారాలు తీసుకునేందుకు జైళ్ల శాఖ సిద్ధమైంది. జిల్లాల్లోని ప్రముఖ ఆలయాల్లో నిత్యం స్వామి, అమ్మవార్ల పూజలు, ప్రత్యేక సందర్భాల్లో అలంకరణలకు ఉపయోగించే పుష్పాల్ని పారవేయకుండా తమకు ఇవ్వాలని కోరుతూ జైళ్ల శాఖ ఉన్నతాధికారులు దేవాదాయ శాఖకు లేఖ రాయనున్నారు. ప్రస్తుతం ఆలయాల్లో నిత్య పూజలకు ఉపయోగించే పుష్పాలు, భక్తులు సమర్పించే దండలను ఆ తర్వాత పడేస్తున్నారు. ఇకపై దేవాదాయ శాఖ సహకారంతో పుష్పాలను సేరించి అగరబత్తుల తయారీకి ఉపయోగించుకోనున్నారు. ఆలయాల్లో పూజలకు ఉపయోగించే పుష్పాల్ని సేకరించి, రసాయనాలు వాడకుండా సహజ పద్ధతుల్లో అగరబత్తులను తయారు చేస్తాం. ప్రస్తుతం కరీంనగర్ జైల్లో తయారీ ప్రారంభించాం. దేవాదాయశాఖ సహకారంతో త్వరలో మరికొన్ని జైళ్లల్లో యూనిట్లు ఏర్పాటు చేస్తాం'' అని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు.



# ప్రపంచవేదికపై ఫ్యూచర్ సిటీ

వివిధ దశ ల్లో వేగం పుంజుకున్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉన్నట్టు చెప్పా రు. ఈ సందర్భంగా కంపెనీల వారీగా పురోగతిని మంత్రి శ్రీధర్‌బాబుతో సీఎం చర్చించారు.

**16 నుంచి సీఎం విదేశీ టూర్**

ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూ ర్, 20 నుంచి 22 వరకు సీఎం దావోస్‌లో పర్యటించనున్నారు. సీఎంతోపాటు మం త్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందాలతోపాటు ఇతర పెట్టుబడుల కోసం సంప్రదింపులు జరుపుతారు. అనంతరం దావోస్‌లో సదస్సులో పాల్గొంటారు. ఈ ఆరు రోజుల పర్యటన షెడ్యూల్‌తోపాటు అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాల ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇతర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్‌కార్డులు



మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఉపసంఘం నిర్ణయాల ప్రకారమే రేషన్ కార్డుల జారీ జరుగుతుంది. ఇటీవల జరిగిన కుల గణన సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా సిద్ధం చేశారు.కొత్త ఆహార భద్రత కార్డుల జారీ సంబంధించి విధి విధానాలు ఇలా ఉన్నాయి. కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా జిల్లా కలెక్టర్లు/జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించబడుతుంది. మండల స్థాయిలో ఎంపీడీఓ/యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులు. జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)/డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు.ముసాయిదా జాబితాను గ్రామసభ లేదా వార్డు సభలో ప్రదర్శించి చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు. గ్రామ సభ లేదా వార్డు సభల ద్వారా ఆమోదించబడిన లబ్ధిదారుల అర్హత జాబితాను మండల / మున్సిపాల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్‌లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ / జీహెచ్‌ఎంసీ కమిషనర్ లాగిన్‌కు పంపాలి. ఆ విధంగా పంపిన జాబితాను జిల్లా కలెక్టర్ / జీహెచ్‌ఎంసీ కమిషనర్ పరిశీలించి సంతృప్తి చెందితే పౌరసరఫరాల శాఖ కమిషనర్ లాగిన్‌కు పంపాలి. ఫైనల్ లిస్ట్ ప్రకారం సీసీఎస్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారు. అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక్క ఆహార భద్రత కార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆహార భద్రత కార్డుల్లో సభ్యుల చేర్పులు, తొలగింపులు చేయాలి. ఈ నేపథ్యంలో ఈ నెల 26 నుంచి అర్హత ఉన్న కుటుంబాలు కొత్త ఆహార భద్రత కార్డులు పొందుతారని విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు.

# 4 పథకాలు.. రూ.45వేల కోట్లు

చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.
రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా, వ్యవసాయశాఖ రైతు భరోసా పథకాన్ని అమలు చే స్తామని తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పనిచేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకం అమలవుతుందని అన్నారు. ఈ నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను పారదర్శకంగా గ్రామసభల్లో ఎంపిక చే యాలన్నారు. ఇందులో ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామసభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని కోరారు. ఇచ్చిన మాట మేరకు దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధం గా రెండు నెలల వ్యవధిలో రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లోకి రూ. 22 వేల కోట్లు జమ చేసినప్పటికీ పెద్దగా ప్రచారం జరగలేదని అన్నారు. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల నుంచి అమలు చేయబోయే నాలుగు కొత్త పథకాలకు గ్రామసభలు ఏర్పాటు చేసి అందరికీ తెలిసే విధంగా
పథకాలు అందజేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృథా కాకుండా చూడడం కూడా అంతే కీలకమని తెలిపారు. భూసేకరణ జరిగిన భూములు, రా ళ్లు, రప్పలు ఉన్న భూములు కాకుండా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం అందుతుందని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి రూ.12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశపెట్టారని, నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ అం శంలో అధికారులు మానవీయ దృక్పథంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..
అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన వారి కి సహాయం అందేలా చూడాలని కోరారు. లే అవుట్, నాలా, భూసేకరణ, పరిశ్రమల, మైనింగ్ భూముల సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామ శాటిలైట్ మ్యాప్ ద్వారా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని స్పష్టంచేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూ మి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. 20 రోజులు ఉపాధి హామీ పనిచేసి, గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలను గుర్తించి ఈ పథకం అమలు చేయాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, నాలుగు పథకాలకు సంబంధించి గ్రామసభలు నిర్వహిం చి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలని కోరారు. ఈ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని సూచించారు.
గిరిజన ప్రాంతాల్లో పేదలు, కులమతాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 4 లక్షల 50 వేల ఇండ్లు ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, మహబుబాబాద్ ఎంపి బలరాం నాయక్, ఎంఎల్ఎలు సాంబశివరావు, మాలోతు రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, డాక్టర్ రాగమయి, కోరం కనకయ్య, డాక్టర్ తెల్లం వెంకట్రావ్, పాయం వెంకటేశ్వరు, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ, భద్రాచలం ఐటిడిఏ. పిఓ రాహుల్, ఖమ్మం జిల్లా పోలీస్ కీషనర్ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# పసుపు రైతులకు గుడ్‌న్యూస్




రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి కానుకగా మంగళవారం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించను న్నారు. తదుపరి బోర్డు పాలకవర్గాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు కోసం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విజ్ఞాపన మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023 అక్టోబర్ 1న మహబూబ్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో తెలంగాణకు పసుపు బోర్డు ఇస్తున్నట్టు ప్రకటించారు.౨౦౧౯ ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయిస్తానని ఎంపీ అర్వింద్ బాండ్ పేపర్ సైతం రాసిచ్చారు. అప్పటి నుంచి కేంద్రం వద్ద ఆయన ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొద్దిరోజులుగా పసుపు బోర్డు ప్రయత్నాలు నిలిచి పోయాయి. ఈ విషయంలో ఎంపీ అర్వింద్.. కేంద్ర మంత్రులతోపాటు వ్యవసాయ మంత్రులతో అనేకమార్లు పసుపు బోర్డు విషయమై ప్రస్తావించారు.
నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ప్రాధాన్యతను, పసుపు నాణ్యతను, అంతర్జాతీయ మార్కెట్‌లో గల డిమాండ్‌ను బీజేపీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తూనే ఉన్నారు. పసుపు బోర్డు విషయం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రతిపక్షాలకు బ్రహ్మ స్త్రంగా మారిన విషయాన్ని కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు నిజామాబాద్ జిల్లాలోనే పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా జిల్లాకే చెందిన పల్లె గంగారెడ్డిని నియమిస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది.
దీంతో జిల్లా రైతుల్లో ఉత్సా హం నిండింది. గత ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పసుపు బోర్డు మహారాష్ట్ర సాంగ్లీకి తరలిస్తారని ప్రచారం జోరుగా సాగింది. ప్రతిపక్షాలు సైతం ఈ అంశాన్ని ఎన్నికల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేశాయి. ఎట్టకేలకు కేంద్రం స్పం దించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డును ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడంతో ప్రతిపక్షాల విమర్శలకు తావులేకుండా చేసింది.

**నేడు ప్రారంభ సమావేశం**

జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశాన్ని మంగళవారం ఉదయం 10 గంటలకు నిజామాబాద్‌లోని నిఖిల్ సాయి హోటల్‌లో ఏర్పాటు చేయనున్నట్టు స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ వర్చువల్‌గా పసుపు బోర్డును ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, స్పైసెస్ బోర్డ్ సెక్రటరీ పీ హేమలత, జాయింట్ సెక్రటరీ యాంగ్ జంగ్ షార్పతో పాటు స్పైసెస్ బోర్డు డైరెక్టర్ ఏబి రేమాశ్రీ హాజరు కానున్నట్టు తెలిపింది.

# భక్తజన సంద్రం

ప్రయాగ్‌రాజ్‌లోమహా కుంభమేళా ప్రారంభమైంది.
విశ్వాసం, భక్తి, సంప్రదాయాల సంగమంతో ఎం తో మం దిని ఒకచోట చేర్చింది. మన దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుంది. పవిత్ర స్నా నాలు ఆచరించి, భగవంతుడి ఆశీస్సు లు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉంది' అంటూ ప్రధాని ట్వీట్ చేశా రు.యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సైతం సోష ల్ మీడియా వేదికగా భక్తులకు శుభాకాంక్షలు చెప్పారు. 'గంగమ్మ మీ అందరి ఆకాం క్షలను నెరవేరుస్తుంది. మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో తొలి రోజు స్నానాలు ఆచరించిన భక్తులకు శుభాకాంక్షలు' అని ట్వీట్‌లో సీ ఎం పేర్కొన్నారు. అంతేకాకుండా మహాకుంభమేళాను ఆయన సనాతన ధర్మం ఆత్మగా అభివర్ణించారు.
ఎముకలు కొరికే చలిని కూడా లెక్క చేయకుం డా విదేశీ భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో తొలిరోజు పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సం దర్భంగా బ్రెజిల్‌కు చెందిన ఫ్రాన్సిస్కో అనే భక్తు డు మాట్లాడుతూ 'మోక్షం పొందేందకు ప్రయత్నిస్తున్నాను. ప్రతి రోజూ యోగా చేస్తాను. ఇక్కడ చాలా అద్భుతంగా ఉంది. భారతదేశం ప్రపంచానికి ఆధ్యాత్మిక హృదయం. నదిలో నీళ్లు చల్లగా ఉన్నప్పటికీ హృదయం మాత్రం వెచ్చదనంతో నిండిపోయింది' అని పేర్కొన్నారు.
భారత్ చాలా గొప్పదేశమని, మొదటిసారి ఇక్కడ జరిగే కుంభమేళాలో పాల్గొంటున్నానని రష్యాకు చెందిన ఓ భక్తురాలు తెలిపారు. 'మేరా భారత్ మహాన్. కుం భమేళాలో మనం అసలైన భారత్‌ను చూడవ చ్చు. కుంభమేళా జరిగే ప్రదేశంలో శక్తి ఉంది. నే ను భారత్‌ను ప్రేమిస్తున్నాను' అని ఆమె పేర్కొన్నారు.
త్రివేణి సంగమంలో స్నానం ఆచరిం చ డాన్ని అదృష్టంగా భావిస్తున్నట్టు స్పెయిన్‌కు చెం దిన భక్తుడు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ప్ర భుత్వం చేసిన ఏర్పాట్లను విదేశీ భక్తులు ప్రశంసించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలె త్త కుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. వీధులన్నీ శుభ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**పుణ్యస్నానం ఆచరించిన లారెన్ పావెల్ జాబ్స్**

ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ సతీమణి లారెన్ పావెల్ జాబ్స్.. ఆధ్యాత్మికతపై ఇష్టంతో ఉత్తరప్రదేశ్‌లోని ఓ సాధువు సమక్షంలో తన పేరును కమలగా మార్చుకున్నారు. అనంత రం కాశీలోని విశ్వేశ్వరుడిని దర్శించుకున్న ఆమె.. సోమవారం తెల్లవారుజామున త్రివేణి సంగమంలో అమృతస్నానం ఆచరించారు.
మహాకుంభమేళా సందర్భంగా ప్రయాగ్‌రాజ్ భక్తులతో కిక్కిరిసోయింది. తొలిరోజే సుమారు రెండు కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సం దర్శించి పుణ్య స్నానాలు ఆచరించారు. అంతటి జనంలో ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న తప్పిపోయే ప్రమాదం ఉంది.
ఇది ముందుగానే గమనించిన జార్ఖండ్‌కు చెందిన గీతా, లలితా అనే అక్కాచెల్లెళ్లు జనంలో ఒకరి నుంచి మరొకరు వేరవ్వకుండా ఉండేందుకు ఓ తాడును ఇద్దరి చేతుల కు కట్టుకున్నారు. దీంతో వారి ముందు చూపును చూసి అక్కడి భక్తులు ఆశ్చర్యపోతున్నారు. ఇదిలా ఉంటే తొలిరోజు జన సంద్రంలో సుమారు 250 మంది భక్తులు తమ కుంటుంబ సభ్యుల నుంచి వేరయ్యారు. అయితే అధికారులు చర్యల వల్ల వాళ్లందరూ తమ కుటుంబ సభ్యులను కలుసుకున్నారు.

**రూ.2లక్షల కోట్ల ఆదాయం**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది తరలివస్తున్నారు. 45రోజులపాటు సాగే ఈ మేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.2లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరుతుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తు న్నాయి.



'మహాకుంభమేళా వల్ల వాణిజ్యం, ఆర్థిక కార్యకలాపాలు భారీ మొత్తంలో జరుగుతాయి. ఒక్కో వ్యక్తి సగటున రూ.5వేలు ఖర్చు పెట్టినా మొత్తం రూ.2లక్షల కోట్లు అవుతుంది. హోటళ్లు, గెస్ట్‌హౌస్‌లు, తాత్కాలిక నివాసాలు, నివాస ప్రాంతాలు, ఆహారం, వస్తువులు, ఆరోగ్య సంరక్షణతోపాటు ఇతర సేవలు వంటివి ఈ ఖర్చులో ఉంటాయి' అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండి యా ట్రేడర్స్ (సీఐఏటీ) జనరల్ సెక్రటరీ ప్రవీణ్ ఖాండేవాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకవేళ భక్తుల సగటు గనక రూ.10వేలకు పెరిగితే రాష్టానికి చేకూరే ఆదాయం కూడా రూ.4లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేశారు.

# నమ్మి క్లిక్ చేశారో!

- సంక్రాంతికి ఉచితంగా రీఛార్జ్ అని వచ్చే మెసేజ్‌లు నమ్మొద్దు
- బంపర్ ఆఫర్ అనే ప్రకటనలు చూసి లింక్ క్లిక్ చేయొద్దు
- అత్యాశకు వెళ్లి మోసాలకు గురికావద్దని సూచిస్తున్న తెలంగాణ పోలీసులు




సంక్రాంతి పండుగ సందర్భంగా షాపింగ్ చేయండి. పండుగ రోజు ఉచితంగా మొబైల్ రీఛార్జ్ చేసుకోండి. ఊహించని విలువైన బహుమతులను సొంతం చేసుకోండి. ఇలా మీ ఫోన్, వాట్సాప్ నెంబర్లకు వచ్చిన మెసేజ్‌లు చూసి ఆశపడితే మీ బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్మంతా గల్లంతైనట్టేనని హైదరాబాద్ నగర సైబర్‌క్రైమ్ పోలీసులు వినియోగదారులను హెచ్చరిస్తున్నారు. ఈ-కామర్స్ ఆన్‌లైన్ వెబ్‌సైట్లు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పేరుతో వచ్చే ఫేక్ లింకులను క్లిక్ చేయవద్దంటున్నారు.

బాధితులు వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలంగాణ పోలీసులు సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఏ అవకాశాన్నీ వదలట్లేదు. సంక్రాంతి సంబరాల్లో ఆనందాలను ఆస్వాదించమంటూ లింకులు పంపి అమాయకుల జేబుకు చిల్లు పెట్టారు. ఖరీదైన హోటల్‌లో విందు వినోదాలంటూ, 50 శాతం రాయితీ అంటూ హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి కుటుంబానికి రూ.1.50 లక్షల టోపీ పెట్టారు.

### ఏపీ సీఎం చంద్రబాబు పేరుతో

తాజాగా తెలుగా రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను లక్ష్యంగా చేసుకొని వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి కొత్త వారిని ఆహ్వానిస్తున్నారు. ఈ-మెయిల్, వాట్సాప్ నంబర్లకు కొత్త దుస్తులు, నూతన వాహనాల కొనుగోళ్లపై రాయితీలు ఇస్తున్నట్టు అబద్ధపు ప్రకటనలు గుప్పిస్తున్నారు. తాజాగా ఏపీ ముఖ్యమంత్రి పేరుతో ఉచిత రీఛార్జ్ ఆఫర్ అంటూ రకరకాల లింకులు పంపుతున్నారు ప్రతి ఒక్కరికీ రూ.749 విలువైన 3 నెలల రీఛార్జ్ ఫ్రీ అని, ఈ పరిమిత కాలంలోనే మాత్రమే సదావకాశమంటూ లింకులు పంపుతున్నారు. క్లిక్ చేసిన వారి మొబైల్ ఫోన్లను హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును ఊడ్చేస్తున్నారని పోలీసులు వివరిస్తున్నారు.



# గూగుల్‌మ్యాప్స్‌ను నమ్మి

- రోడ్డు ప్రమాదానికి గురైన ఇద్దరు వ్యక్తులు
- ఓ వ్యక్తి రెండు కాళ్లకు తీవ్రగాయాలు

గూగుల్ మ్యాప్స్ నమ్మి బైక్‌పై వెళ్లిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురైన ఘటన హైదరాబాద్‌లోని కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబర్‌పేట్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈసీఐఎల్‌కు చెందిన ఇమాముద్దీన్ గతరాత్రి ఒంటిగంట సమయంలో తన మిత్రుడు విశ్వజిత్‌తో కలిసి ఎంజీబీఎస్ నుంచి ఈసీఐఎల్‌కు బయలుదేరాడు. అయితే ఈసీఐఎల్‌కు వెళ్లడానికి గూగుల్ మ్యాప్స్ను ఆన్ చేసుకున్నారు. మ్యాప్స్ను తన ఫోన్లో ఆన్ చేసిన ఇమాముద్దీన్ విశ్వజిత్‌కు ఇచ్చాడు. వారిద్దరు గోల్నాక సమీపంలో ఫోన్లో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ నుంచి వెళ్లాలని దారి చూపించింది. దీంతో వారిద్దరు ఫ్లైఓవర్ పైకి వెళ్లారు. చిమ్మ చీకటిలో ఫ్లైఓవర్ పై అడ్డంగా ఉన్న పైపును ఢీ కొట్టడంతో కింద పడ్డారు.

నూతనంగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు తుది దశకు వచ్చాయి. కాంట్రాక్టర్ ఫ్లైఓవర్ పైకి ఎవరు వెళ్లకుండా ఇనుప స్తంభాన్ని అడ్డంగా పెట్టాడు. దాన్ని గమనించని వారు గూగుల్ మ్యాప్‌ను నమ్ముకొని వేగంగా వెళ్లడంతో స్తంభానికి తగిలి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఇమాముద్దీన్ రెండు కాళ్లకు తీవ్ర గాయలయ్యాయి. వెనుక కూర్చున్న అతని మిత్రుడు విశ్వజిత్‌కు స్వల్ప గాయలయ్యాయి. ఇమాముద్దీన్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫ్లైఓవర్‌పైకి ఎవరు ఎక్కకుండా ప్రారంభంలోనే పెట్టాల్సిన పోల్‌ను మధ్యలో పెట్టడం సరికాదన్నారు. అంబర్‌పేట్‌లో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాజన్న భక్తులకు శుభవార్త

- రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు చేస్తాం
- వేములవాడ రాజన్నకు ప్రత్యేక పూజలు
- పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు
- మొక్కులు చెల్లించుకున్న మంత్రి
- నిత్యాన్నదానానికి రూ.40 లక్షలు ప్రకటించిన మంత్రి
- రూ.100కోట్లు విరాళ సేకరణకు లక్ష్యం
- డోనర్స్ ముందుకు రావాలని పొన్నం పిలుపు

వేములవాడ : దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌లు సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. విప్ ఆది శ్రీనివాస్ తోపాటు ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి రూ. 35 కోట్లను మంజూరు చేస్తూ జీవో కూడా విడుదల చేశారని చెప్పారు. అన్నదాన సత్రం భవన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అన్నదాన నిరంతరం కొనసాగడానికి ట్రస్ట్ లో ఇప్పటికే రూ. 20 కోట్లు ఉన్నాయని, దానిని వంద కోట్లు చేసే బాధ్యత జిల్లా ప్రజా ప్రతినిధులది, అలాగే ఈ ప్రాంత ప్రజలది అన్నారు.

### రూ.40 లక్షలు విరాళం ప్రకటించిన మంత్రి

నిత్యాన్నదానానికి తమ కుటుంబం తరుపున రూ. 40 లక్షలను విరాళంగా ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రకటించారు. రాజరాజశ్వర స్వామి భక్తులు కూడా విరాళం ఇవ్వాలని కోరారు. దేవస్థానం పేరు మీద బ్యాంక్ అకౌంట్ లో రశీదులు తీసుకొని విరాళాలు ఇవ్వాలని సూచించారుర. స్థానిక ఎమ్మెల్యేలు, ఈవోనీ కలిసి విరాళాలు ఇవ్వొచ్చు అని తెలిపారు. వేములవాడ రాజన్న అన్నదాన ట్రస్ట్ కి సంబంధించి విరాళాలు ఏవి ఇచ్చిన సరే.. రైతులు బియ్యం, కూరగాయలు కూడా ఇవ్వొచ్చు అని ఆయన తెలిపారు. తాము హైదరాబాద్ లో డోనర్స్ ను కలుస్తామన్నారు. వేములవాడ దర్శనంలో కోడె టికెట్, అభిషేకం టికెట్ తీసుకొని దర్శనం చేసుకున్నామన్నారు.

### టీటీడీలా

టీటీడీ దేవస్థానం మాదిరిలా అందరికీ టికెట్ తీసుకుని ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు మంత్రి అన్నారు. శ్రీశైలంలో ఉన్నట్లే మ్యూజికల్ ఫౌంటెన్ వేములవాడలో లార్డ్ శివ ఉండేలా చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు





కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ ప్రదక్షిణ నిర్వహించిన అనంతరం గర్భగుడిలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు అధికారులు ప్రముఖులకు ఆశీర్వాచనం గావించి స్వామివారి చిత్రపటం, మహాప్రసాదాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. వారి వెంట ఆలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కుమార్తెతో అసభ్య ప్రవర్తన

- భర్తను రోకలి బండతో కొట్టి చంపిన ఇద్దరు భార్యలు

వావివరుసలు మరచి, కన్న కుమార్తెనే లైంగికంగా వేధిస్తున్న కామాంధుడిని ఇద్దరు భార్యలు ఒక్కటై కడతేర్చారు. కుమార్తె పట్ల వక్రబుద్ధి చేష్టలతో ఆవేదనతో ఆత్మహత్యకు సిద్ధపడి, చివరి క్షణంలో అతడినే అంతమొందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

### స్థానికుల వివరాల ప్రకారం

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు భార్యలు భర్తను రోకలి బండతో కొట్టి చంపారు. మండలంలోని ఓ తండాకు చెందిన వ్యక్తి (43) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆయన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని (అక్క, చెల్లి) ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. కొన్ని రోజుల నుంచి పరాయి స్త్రీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం.

### కుమార్తెతో అసభ్యంగా

దీనితో ఆగకుండా సొంత కుమార్తెపైనే కన్నేసిన ఆ వ్యక్తి, తనను లైంగికంగా వేధించాడు. తప్ప తాగి భార్యల పట్ల పిల్లల ముందే అసభ్యంగా వ్యవహరించే వాడని తెలిపారు. భర్త వేధిస్తున్నా భరించిన భార్యలు, కన్న కుమార్తె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో తట్టుకోలేకపోయారు. భర్తపై కోపంతో బిడ్డతో కలిసి ఇద్దరు భార్యలు ఆత్మహత్య చేసుకోవాలని మొదట నిర్ణయించుకున్నారు. తాము చనిపోతే మిగిలిన పదేళ్ల కుమారుడు ఒంటరి వాడవుతాడని ఆలోచించి భర్తనే రోకలి బండతో కొట్టి హత్య చేశారు. అక్కడే ఉన్న స్థానికులు చూసి డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కుమ్రంభీం బాటలోనే తెలంగాణ ఉద్యమ పోరాటం

విల్లంబుల వీరుడి పోరాట స్ఫూర్తితో అభివృద్ధి
పంచాయతీరాజ్, మహిళా శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

కుమ్రంభీం అసిఫాబాద్: విల్లంబుల వీరుడి పోరాట స్ఫూర్తితో అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం జిల్లాలో చేపట్టిన పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి వెడ్మ బొజ్జు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్ తో కలిసి భూమి పూజ చేశారు. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ దారిలో రూ: 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్వాగత తోరణం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ లో రూ.1.35 కోట్లతో బాల సదన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.వాంకిడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జూనియర్ కాలేజ్ గా అప్ గ్రేడ్ చేశారు.జన్కాపూర్ లో రూ: 19 లక్షలతో నిర్మించిన ఆదర్శ అంగన్వాడీ భవనం ప్రారంభించారు. రోడ్డు భద్రత మసోత్సవంలో భాగంగా హెల్మెట్ పంపిణీ చేసి ర్యాలీ ప్రారంభించారు.అనంతరం కెరమేరి మండలంలో జోడేఘాట్ లో రూ: 4 కోట్ల 96 లక్షలతో పర్యాటక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కోట పరందోలి గ్రామంలోని జంగుబాయి పుణ్య క్షేత్రం వద్ద సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేపట్టారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల వెనుక జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేసిన భీమ్ ప్రాణ త్యాగాలు ఉన్నాయన్నారు. చరిత్రను తిరిగి రాసిన జోడేఘాట్ ప్రాంతాన్ని చారిత్రాత్మకమైన టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భీమ్ వర్ధంతి ,జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్రాంత ఆదివాసీల డిమాండ్ మేరకు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నారు. సందర్శనకు వచ్చే పర్యాటకులకు భీమ్ చరిత్ర తెలియజేయడంతో పాటు ఆయన స్ఫూర్తిని తెలియదేశాల అభివృద్ధి చేయడం నేటి సమస్యతో ఆదివాసీలో వ్యవసాయం లో ఇబ్బందులు పడుతున్నారని. తెలంగాణ పోరాటం కూడా భీమ్ స్ఫూర్తితోనే ముందుకు వెళ్లడం జరిగింది ఆదివాసీలను విద్యలో ముందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



ట్రైబల్ అడ్వైజరి కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని ఆదివాసీల అభివృద్ధికి సంక్షేమానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆదివాసీలకు దుప్పట్లు పంపించేశారు. రోడ్డు భద్రత మహోత్సవంలో భాగంగా ఆసిఫాబాద్ లో మాట్లాడుతూ... వాహనదారులు మద్యం సేవించి నడపడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు వ్యక్తిగత భద్రత అవసరమని బార్లకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు పెట్టడం కంటే హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వాహనదారులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఎస్పీ డివి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆత్రం సుగుణ, నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హోరాహోరీ పోరు

- మోదీ, కేజ్రీవాల్ ఫొటోలతో బీజేపీ, ఆప్ ప్రచారం
- హస్తిన ప్రజల తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ



దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. అయితే ప్రధాన పోటీ మాత్రం ఆప్, బీజేపీ మధ్యే నెలకొంది. సీఎం అభ్యర్థి లేకపోయినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటోతో ప్రజల్లోకి కమలదళం వెళ్తోంది. మరోవైపు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఫొటోతో ప్రచారంలో ఆప్ దూసుకెళ్తోంది. తాము గెలిస్తే అమలుచేసే ఉచిత హామీలు, చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజానీకానికి వివరించే విషయంలో ఇరుపార్టీలు పోటీపడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎవరి ఎన్నికల వ్యూహం ఫలిస్తుంది? దిల్లీ ప్రజలు ఎవరిని విశ్వసించి, ఆశీర్వదిస్తారు? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

### బీజేపీకి సీఎం అభ్యర్థి ఎందుకు లేడు ?

సీఎం అభ్యర్థి లేకున్నా పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ట్రాక్ రికార్డు బీజేపీకి ఉంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలే అందుకు నిదర్శనం. దిల్లీలోనూ అదే వ్యూహంతో కమలదళం బరిలోకి దూకింది. ప్రధాని మోదీ ఫొటోతో హస్తిన ప్రజలకు చేరువయ్యే యత్నం చేస్తోంది. దిల్లీలోనూ బీజేపీ గెలిస్తే డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని చెబుతోంది. తద్వారా దేశ రాజధాని అభివృద్ధి పయనం వేగాన్ని పుంజుకుంటుందని అంటోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ యోజన వంటి పథకాలతో ఎంతోమంది లబ్ధి పొందుతున్నారు. ఈ అంశాన్ని ప్రజలకు బీజేపీ క్యాడర్ గుర్తు చేస్తోంది. మొత్తం మీద మోదీకి ఉన్న జనాదరణనే కమలదళం ఎక్కువగా నమ్ముకుంది.

వాస్తవానికి అరవింద్ కేజ్రీవాల్ స్థాయి కలిగిన నేత దిల్లీ బీజేపీలో లేరు. అందుకే సీఎం అభ్యర్థిని ప్రకటించేందుకు కాషాయ పార్టీ వెనుకాడుతోందని రాజకీయ విశ్లేషకుడు మనోజ్ కుమార్ ఝా అభిప్రాయపడ్డారు. సీఎం అభ్యర్థి లేనందున కేజ్రీవాల్ కంటే ఎక్కువ జనాకర్షణ కలిగిన ప్రధాని మోదీ పేరు, ఫొటోతో ప్రజల్లోకి వెళితేనే ఎక్కువ మైలేజీ వస్తుందనే అంచనాలతో కమలదళం ఉందన్నారు. అయితే సీఎం అభ్యర్థి లేకపోవడం వల్ల బీజేపీకి కొంతమేర నష్టమే జరగొచ్చనే విశ్లేషణ వెలువడుతోంది.

నీతి, నిజాయితీ కలిగిన నిఖార్సైన నేతగా ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తనను తాను చూపించుకుంటున్నారు. దిల్లీ లిక్కర్ స్కాం, ఆప్ ప్రభుత్వంలోని కీలక నేతలపై కేసులు వంటి అంశం ఆయనకు ఈసారి పెనుసవాళ్లుగా మారనున్నాయి. ఆప్ ప్రభుత్వంలో ఏకంగా సీఎంను మార్చేంతగా సంక్షోభం వచ్చింది. కేజ్రీవాల్ కొంతకాలం పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. ఈ పరిణామాలన్నీ దిల్లీ ప్రజల దృష్టిలో పడలేదని భావించడం తప్పే అవుతుంది. తప్పకుండా వీటి ప్రభావం ఓటర్లపై ఉంటుంది. అందుకే ఆప్ ప్రభుత్వంపై అవినీతి మరక ఉందంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ సైతం ఒంటరిగా పోటీ చేసి, ఆప్ ఓట్లను చీల్చేందుకు సిద్ధమైంది. ఇవన్నీఆప్‌కు ప్రతికూలించే అంశాలే.

ఇక ఆప్ సీఎం అభ్యర్థిగా కేజ్రీవాల్ ఉన్నంత మాత్రానా, ఈ అంశాలను పక్కన పెట్టలేమని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. దిల్లీ ప్రజలు కేజ్రీవాల్ నాయకత్వంతో పాటు ఆప్ పాలనా కాలంలో జరిగిన పరిణామాలను సైతం లెక్కలోకి తీసుకొని ఎన్నికల్లో తీర్పు ఇస్తారని అంటున్నారు. అయితే దిల్లీలోని స్థానిక సమస్యలపై గళమెత్తే పార్టీగా ఆప్ మంచి పేరు సంపాదించింది. ఇది ప్లస్ పాయింటుగా మారొచ్చు. ఒకవేళ అవినీతి ఆరోపణలు ఆప్‌కు మైనస్ పాయింట్లుగా మారితే, అవి బీజేపీకి కలిసొచ్చే అవకాశాలు ఉంటాయి. తాగునీటి సమస్య, కాలుష్యం వంటి అంశాలతో ఆప్ సర్కారుపై ఏర్పడిన ప్రజా వ్యతిరేకతను సైతం కమలదళం ఓట్లుగా మార్చుకునే ఛాన్స్ ఉంది.

# జడ్-మోర్ టన్నెల్ ప్రారంభం

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్‌లోని గాందర్ బల్ జిల్లా సోనామార్గ్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా నిర్మించిన జెడ్-మోర్హ్ సొరంగ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు రూ.2,700 కోట్లు ఖర్చు చేసి ఏడాది పాటు నిర్మించిన జెడ్-మోర్హ్ సొరంగాన్ని ప్రారంభించిన తర్వాత ప్రధాని మోదీ సొరంగం లోపలికి వెళ్లి ప్రాజెక్టు అధికారులతో మట్లాడారు. కఠినమైన పరిస్థితుల మధ్య సొరంగం పూర్తి చేయడానికి జాగ్రత్తగా పనిచేసిన నిర్మాణ కార్మికులను ఆయన కలిశారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ప్రధాని సోమవార ఉదయం 10.45 గంటలకు శ్రీనగర్‌లో దిగి, ఆపై ప్రారంభోత్సవం కోసం సోనామార్గ్‌కు విమానంలో వెళ్లారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. గత ఏడాది సెప్టెంబర్-అక్టోబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత జమ్మూ కాశ్మీర్‌కు ఆయన తొలిసారిగా వెళ్లారు. గండేర్‌బాల్ జిల్లాలోని గగాంగిర్, సోనామార్గ్ మధ్య 6.5 కిమీ పొడవున్న రెండు లేన్ల ద్వి దిశాత్మక రోడ్డు సొరంగంలో అత్యవసర పరిస్థితులకు సమాంతరంగా 7.5 మీటర్ల ఎస్కేప్ పాసేజ్ అమర్చబడిందని తెలిపారు.

సముద్ర మట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఈ సొరంగం ఉంది. శ్రీనగర్, సోనామార్గ్ మధ్య లేహ్‌కు వెళ్లే మార్గంలో అన్ని వాతావరణాలలో కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడటం, హిమపాతాలకు గురయ్యే మార్గాలను దాటవేస్తుందన్నారు. ఈ సొరంగం సోనామార్గ్‌కు ఏడాది పొడవునా కనెక్టివిటీని నిర్ధారించడం ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. 2028 నాటికి పూర్తి కానున్న జోజిలా సొరంగంతో పాటు, జెడ్-మోర్హ్ సొరంగం కాశ్మీర్ లోయ, లడఖ్ మధ్య దూరాన్ని 49 కిమీ నుండి 43 కిమీకి తగ్గిస్తుందని వ్యాఖ్యానించారు. వాహన వేగాన్ని గంటకు 30 కిమీ నుండి 70 కిమీకి పెంచుతుందన్నారు. మెరుగైన కనెక్టివిటీ రక్షణ లాజిస్టిక్‌లను కూడా పెంచుతుంది. జమ్మూ కాశ్మీర్, లడఖ్ అంతటా ఆర్థిక వృద్ధి, సామాజిక-సాంస్కృతిక ఏకీకరణను పెంచుతుందన్నారు.




జెడ్-మోర్ సొరంగం పని మే 2015లో ప్రారంభ కాగా, ఇది 2016-17 నాటికి పూర్తవుతుందని భావించమని ప్రధాని మోది వెల్లడించారు. అయితే, ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి ప్రారంభ రాయితీదారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 2018లో ఆర్థిక ఒత్తిడి కారణంగా పనిని నిలిపివేయడంతో ఒక దశాబ్దంలో పూర్తయిందని అభిప్రాయపడ్డారు.

రూ.2,716.90 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టుకు 2012 అక్టోబర్‌లో అప్పటి ఉపరితల రవాణా మంత్రి సీపీ జోషి తన క్యాబినెట్ సహోద్యోగి ఫరూక్ అబ్దుల్లా, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సమక్షంలో పునాది వేశారు. ఈ ప్రాజెక్టుకు 2019లో తిరిగి టెండర్ చేసి, జనవరి 2020లో అత్యల్ప బిడ్డర్ అయిన ఆప్కో ఇన్‌ఫ్రాటెక్‌కు అప్పగించారు.

# భారత్ సరిహద్దు సమీపంలో చైనా సైనిక విన్యాసాలు

టిబెట్ లోని అత్యంత ఎత్తైన ప్రదేశంలోచైనా భారీగా సైనిక విన్యాసాలను మొదలు పెట్టింది.న అత్యంత కఠిన ప్రదేశాల్లో యుద్ధ సన్నద్ధత ,లాజిస్టిక్స్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పీఎల్‌ఏ వీటిని నిర్వహిస్తోంది. ఇండియన్ ఆర్మీ ఫౌండేషన్ డే ఇంకొన్నాళ్లలో ఉందనగా చైనా వీటిని మొదలు పెట్టడం గమనార్హం. షింజియాంగ్ మిలిటరీ కమాండ్‌కు చెందిన రెజిమెంట్ వీటిని చేపట్టింది. అత్యాధునిక సైనిక టెక్నాలజీ, ఆల్ టెర్రైన్ వెహికల్స్, అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్, డ్రోన్లు, ఎక్సో స్కెలిటెన్స్ వంటి వాటిని ఈ విన్యాసాల్లో వినియోగిస్తున్నారు.

మరోవైపు వీటిని దృష్టిలో ఉంచుకొని భారత దళాలు అప్రమత్తమయ్యాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన లాజిస్టిక్స్ సపోర్ట్ ఎక్సర్‌సైజులు చాలా వ్యూహాత్మకమైనవి. అత్యంత ఎత్తైన ప్రదేశాల్లో




యుద్ధం వేళ వేగంగా దళాలకు అవసరమైన పరికరాలు , ఆహారం వంటివి సరఫరా చేయడం పైనా సాధన చేస్తున్నారు. ఈ విన్యాసాలు చేపట్టిన ప్రదేశం కూడా లద్దాఖ్‌ను ఆనుకొని ఉంది. ఇక్కడి వాతావరణం కారణంగా శారీరకంగా ఎదురయ్యే సవాళ్లను తట్టుకొనేలా చైనా దళాలు ఎక్సోస్కెలిటెన్లు వినియోగించడం విశేషం.

సంచలన వార్తలకు నేడు TELUGU DAILY

# అపర ధన్వంతరి డా.ఎల్లాప్రగడ

**చర్మ, నేత్ర, జననేంద్రియాలు, ఉదర, మూత్రకోశ వ్యాధులు.. నిమోనియా వంటి ఎన్నో జబ్బులను మానవాళి సమర్థంగా తట్టుకుంటోందంటే.. మనిషి ఆయుః ప్రమాణం పెరిగిందంటే.. కేవలం ఒక్క మహానుభావుడి పుణ్యమే! ఆయనే ఎల్లాప్రగడ సుబ్బారావు. భారతదేశ వైద్య శాస్త్రజ్ఞులలో చాలా సుప్రసిద్ధ వ్యక్తి. కొందరి అసూయతో సుబ్బారావు పరిశోధనలు వెలుగు చూడక పోవడం వలన ఆయన కనుగొన్న కొన్ని న్యూక్లియోటైడ్లను అనేక సంవత్సరాల తర్వాత ఇతర పరిశోధకులు తిరిగి కనుగొనవలసి వచ్చిందని సుబ్బారావు సహచరుడు, 1988లో గెర్ట్రూడ్ ఎలియాన్తో కలిసి వైద్య శాస్త్ర నోబెల్ బహుమతిపంచుకొన్న జార్జ్ హిచ్చింగ్స్ వ్యాఖ్యానించారు.**



పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం బస్తీలో 1895, జనవరి 12న జన్మించారు. తండ్రి జగన్నాథం చిరుద్యోగి. ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాల చదువులు పూర్తి చేసేటప్పటికి తండ్రి రిటైర్ అయ్యారు. సమీపబంధువుల అకాల మరణంతో సుబ్బారావు బాల్యం బండరాయి అయింది. అరటిపండు వ్యాపారి కావడానికి 13 సంవత్సరాల చిన్న వయస్సులో ఇంటి నుండి పారిపోయాడు. ఆయన 18 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు మరొక ప్రయత్నం చేసారు, ఈసారి సన్యాసి అయ్యాడు. రెండు సార్లు అతని తల్లిదండ్రులు అతనిని వెనక్కి లాగి, చదువు కొనసాగించమని ఒప్పించారు. ఈయనను చదివించడానికి తండ్రి వెనుకంజ వేయగా తల్లి పట్టుబట్టి సుబ్బారావును రాజమండ్రికి పంపించి మెట్రిక్యులేషన్ పరీక్ష చదివించారు. ఫెయిలయ్యారు. ఇంతలో తండ్రి మరణించారు.

తల్లి పట్టుదలతో మద్రాసుకు పంపదల్చగా చేత చిల్లిగవ్వ లేదు. పుస్తెలు అమ్మి కొడుకు చదువుకు ఇచ్చింది. మద్రాసు హిందూ ఉన్నత పాఠశాలలో చేరి, చదువులో ముందడుగు వేశాడు. పేదరికంలో విద్యాపరమైన నైరాస్యంతో కూడా భవిష్యత్తు పట్ల ఆత్మవిశ్వాసంతో వర్తమాన ఇబ్బందులను అధిగమించే సాహసం ఈయనకు అబ్బింది. సంఘ సంస్కర్త చిలకమర్తి లక్ష్మీనరసింహం ప్రభావం బాగా పొడసూపింది. మద్రాస్, మైలాపూర్ లోని రామకృష్ణ మిషన్ వైపు ఆకర్షితుడయ్యారు. బంధువుల సహకారంతో మద్రాసు మెడికల్ కాలేజీ ఇంటర్మీడియట్ డిస్టింక్షన్ లో పాసయిన ఘటన ఈయన చరిత్ర గతిని మార్చివేసింది.

సుబ్బారావుది పేద కుటుంబం అయినప్పటికీ, స్వచ్ఛంద సంస్థల సహాయంతో మద్రాసు మెడికల్ కాలేజీలో చేరాడు. దేశ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో విదేశీ దుస్తులను బహిష్కరించి, ఖద్దరు దుస్తులతో కాలేజీకి వెళ్ళడం ఆయన శస్త్రచికిత్స ప్రొఫెసర్ ఎం సి బ్రాడ్ ఫీల్డ్ కు కోపం తెప్పించింది. ఎంబిబిఎస్ బదులుగా తక్కువ ఎల్ఎంఎస్ డిగ్రీని అందించారు. ఇంతలో ఒక దుర్ఘటన జరిగింది. అత్యంత సన్నిహితుడైన పెద్దన్నయ్య పురుషోత్తం భయంకరమైన స్ప్రూ వ్యాధితో మరణించాడు. వారం రోజుల వ్యవధిలో మరో సోదరుడు కృష్ణమూర్తి కూడా ఇదే వ్యాధికి బలయ్యాడు. ఈ రెండు మరణాలు ఈయనను తీవ్ర మనోవేదనకు గురిచేశాయి.

ఎంతటి శ్రమపడి అయినా ఈ వ్యాధికి ముందు కనుగొనాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఆర్థిక ఒత్తిడి ఎంతగా ఉన్నా, ఎన్ని అవరోధాలు ఎదురైనా చదువు కొనసాగించాలని నిశ్చయించు కున్నారు. మద్రాసు ఇండియన్ మెడికల్ కాలేజీలో ఎల్.ఐ.ఎం. చేసి, కార్పొరేషన్ ఆయుర్వేద హాస్పటల్ లో నెలకు అరవై రూపాయల జీతం మీద పనిచేశారు. విదేశాలకు వెళ్ళి పరిశోధనలు చేయాలని వైద్యశాస్త్రాన్ని శోధించి, పరిశోధించి అనేక రహస్యాలను వెలికి తీయానల్ల దృఢ కాంక్షను రోజు రోజుకీ బలపరచుకున్నారు. నిరాశ పడక మరుసటి సంవత్సరం మళ్లీ దరఖాస్తు చేసుకోగా అనాటమీ శిక్షణ కు పట్టుబట్టగా చివరకు అంగీకారం లభించింది. సుబ్బారావు హార్వర్డ్ మెడికల్ స్కూల్ నుండి డిప్లొమా పొంది, మెడిసిన్‌లో జూనియర్ లెక్చరర్‌గా చేరారు.

సుబ్బారావు ఫిస్కే- పద్ధతి ఆవిష్కరణతో మొదటి ప్రయత్నం విజయవంతమైంది. శరీర ద్రవాలు, కణజాలాలలో భాస్వరం మొత్తాన్ని అంచనా వేయడానికి ఆ విధానం సహాయపడింది. ఆయన సైరస్ ఫిస్కేతో అభివృద్ధి చేసిన పద్ధతిని ప్రపంచవ్యాప్తంగా చాలా మంది జీవశాస్త్రవేత్తలు ఉపయోగిస్తున్నారు. ఫిస్కే - సుబ్బారావు పత్రం 1925లో జర్నల్ ఆఫ్ బయోలాజికల్ కెమిస్ట్రీలో ప్రచురితమైంది . సుబ్బారావు భావాలలో నైశిత్యం ఉంది. లోతైన పరిశోధనా పటిమా ఉంది. 1925 ప్రాంతంలో ఆయన అతిసార వ్యాధితో శుష్కించిపోయారు. మద్రాసు లో ఉన్న ఆనాటి ప్రసిద్ధ ఆయుర్వేద భిషగ్వరులు ఆచంట లక్ష్మీపతి వైద్యం చేసి ప్రాణ రక్షణ చేశారు. ఈ వ్యాధినే ఉష్ణమండల స్ప్రూ వ్యాధిగా నిర్ధారించారు. ఆ క్రమంలోఆయన కండరాల చర్యలో ఫాస్ఫోక్రియాటిన్ , అడెనోసిన్ ట్రైఫాస్ఫేట్ (ఆట్ఫ్) పోషించె పాత్రను కనుగొన్నాడు . దీంతో 1930లలో బయోకెమిస్ట్రీ పాఠ్యపుస్తకాల్లో ఆయన పాఠాలకు ప్రవేశం లభించింది. అదే సంవత్సరంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. హార్వర్డ్ చరిత్రలో బయోకెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేసిన మొదటి భారతీయుడుగ చరిత్రలో నిలిచారు. తర్వాత న్యూయార్క్ ల్యాబ్‌లోని పెర్ల్ రివర్‌లోని లెడర్లేస్ లాబొరేటరీస్‌లో రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ గా చేరారు. ఎల్లాప్రగడ నాలుగు అద్భుత వైద్య అణువులను కనుగొన్నారు. ఈ అణువులు పోషక , అంటు వ్యాధులు, క్యాన్సర్ చికిత్సకు కొత్త విధానాలను ఆవిష్కరించారు. ఆరియోమైసిన్, మొదటి టెట్రాసైక్లిన్ యాంటీబయాటిక్స్ ఆవిష్కృతమైంది. పసిఫిక్‌లో పోరాడుతున్న అమెరికన్ సైనికులను మలేరియా, ఫైలేరియా నుండి రక్షించడానికి సుబ్బారావు ఒక ప్రాజెక్ట్‌ను స్థాపించారు. ఇది ఆయన తదుపరి ప్రధాన అణువు హెట్రాజాన్ అభివృద్ధికి దారితీసింది , ఇది ఇప్పటికీ విస్తృతంగా ఉపయోగంలో ఉంది. జంతువులలో ఫైబ్రోసిస్ చికిత్సకు కూడా హెట్రాజాన్ ఉపయోగిస్తున్నారు.

సుబ్బారావు అమినోప్టెరిన్ అనే అణువును కూడా కనుగొన్నారు. తత్ఫలితంగా అమినోప్టెరిన్ సృష్టికి దోహద పడింది. మెథోట్రెక్సేట్, అమినోప్టెరిన్ తదుపరి ఉత్పన్నం, అది నేడు వివిధ రకాల క్యాన్సర్‌ల చికిత్సలో ఉపయోగించే ప్రధాన ఔషధాలలో ఒకటి. డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు 53 సంవత్సరాల చిన్న వయస్సులో ఆగష్టు 9, 1948 న మరణించారు. ఎన్నో విజయాలు సాధించినా ఆయన వెలుగులోకి రాలేదు.లెడర్లీ ప్రయోగశాలలో వైద్యబృందం నాయకులుగా క్షయరోగ నివారణి బసోనికోటి నికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనుగొన్నారు. బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం మొదలైన వ్యాధులకు పూర్తిగా నిర్మూలించే మందులను ఆయన కనుగొన్నారు. కొత్తగా కనుగొన్న ఒక ఫంగస్ కు ఈయన గౌరవార్థం సుబ్బారోమైసిస్ స్ప్లెండెన్స్ అని నామకరణం చేశారు. 1947లో అమెరికా పౌరసత్వానికి అర్హత పొందినా డాక్టర్ ఎల్లాప్రగడ జీవితాంతం భారతీయ పౌరునిగానే వైద్య శాస్త్ర పరిశోధనకే అంకితం చేసిన మహనీయుడు. డాక్టర్ ఎల్లాప్రగడ 1948 ఆగష్టు 9వ తేదిన కరోనరి త్రాంబసిస్ వ్యాధితో అమెరికాలో కన్నుమూశారు. లెడర్లీ వైద్యపరిశోధనా కేంద్రం ముఖ ద్వారం దాటిన తర్వాత పెద్ద కాంస్య ఫలకంపై డా. ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రం క్రింద యల్లాప్రగడ సుబ్బారావు - 1886-1948 పరిశోధకులు, విద్యావేత్త,,తత్వవేత్త, దయామయుడు. లెడర్లీ పరిశోధనా సంస్థ డైరెక్టర్. అన్న వాక్యాలు ఆయన జ్ఞాపకార్థం ఉంచింది. అంతే కాక ఈ ప్రముఖ భారతీయ వైద్యుని పట్ల గౌరవసూచకంగా బొంబాయిలోని బల్సార్‌లో లెడర్లీ సంస్థ నిర్మించిన ప్రయోగశాలకు డా. ఎల్లాప్రగడ సుబ్బారావు సంస్థ అని నామకరణం చేసింది.

---------------------------------

**-నందిరాజు రాధాకృష్ణ**
**వెటరన్ జర్నలిస్ట్**
**సెల్: 98481 28215**

# కులద్వేషం

***కుల, మత ద్వేషాలతో సమాజంలో వేర్వేరు కులాలకు చెందిన యువత ప్రేమించుకోవడం, పెళ్లి చేసుకోవడం అక్కడక్కడా హత్యలకు దారితీస్తోంది. కుటుంబాల పెద్దలు తమ పరువు ప్రతిష్ఠలు గంగలో కలిసిపోయాయన్న కోపంతో బరి తెగిస్తున్నారు. తమ కన్న పేగును, రక్త బంధాన్ని వదులుకుంటున్నారు. కుల హత్యలను కట్టడి చేయాలని సుప్రీంకోర్టు హెచ్చరించినా సంప్రదాయ వర్గాలకు కనువిప్పు కావడం లేదు.***

***నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో తాజా నివేదిక ప్రకారం గత ఏడాది దాదాపు 25 పరువు హత్యల కేసులు నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 5వేల మంది మహిళలు, బాలికలు పరువుకు బలైపోతున్నారు. వీరిలో దాదాపు మూడింట ఒకవంతు మంది భారత్, పాకిస్థాన్లకు చెందిన వారే ఉంటున్నారు. వాస్తవానికి ప్రపంచమంతటా ఏటా పరువు హత్యల సంఖ్య దాదాపు 20 వేల వరకు ఉంటోందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. సామాజిక హద్దులను అతిక్రమించే ప్రయత్నం చేసేవారికి చివరకు పరువు హత్యలకు దారి తీస్తున్నాయని చాలా మంది ఆవేదన చెందుతున్నారు. దేశంలో సంచలనం కలిగించిన మనోజ్, బాబ్లీ పరువు హత్య కేసును పరిశీలిస్తే వీరు ఐదుగురు పోలీస్ అధికారులతో కలిసి వచ్చినప్పటికీ బహిరంగంగా దారుణ హత్యకు గురయ్యారు. ఈ సంఘటనలో మనోజ్ (బాధితురాలు) సోదరి తమ కుటుంబం మొత్తం ఏవిధంగా సామాజిక బహిష్కరణ, బెదిరింపులకు గురయ్యిందో ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. అప్పటి పద్ధతుల ప్రకారం అవన్నీ మామూలే అని సరిపెట్టు కుంటారా? కులద్వేషంతో ప్రాణాలను బలిగొనే వారిని కట్టడి చేసి కఠిన శిక్షలు విధించాలని కోరుకుంటారా? ప్రజలు నిర్ణయించాల్సిందే.***

# రాజ్యసభలో నోట్ల కట్ట

## ధన్‌ఖడ్ ఆవేదన



ఇటీవలి పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభలో కరెన్సీ నోట్ల కట్ట కనిపించడం కలకలం రేపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన కుర్చీ వద్ద ఆ కరెన్సీ నోట్లను గుర్తించినట్టు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆ సమయంలో వెల్లడించారు. తాజాగా ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఇదే వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ ఆ డబ్బు తమదంటూ ఎవరూ ముందుకు రాకపోవడం తనను బాధించిందన్నారు.
ఇది మన నైతిక విలువలకు సవాలు వంటిదని పేర్కొన్నారు. రాజ్యసభలో అనేక ఏళ్ల పాటు నైతిక విలువల కమిటీ లేదని గుర్తు చేశారు. 1990ల చివర్లో మాత్రమే రాజ్యసభలో తొలిసారి ఈ కమిటీ ఏర్పాటైందని చెప్పారు. " రాజ్యసభ ఛైర్మన్‌గా ఒక విషయం మాత్రం చెప్పగలను. సభలో ఉన్నవారు గొప్ప అర్హతలు , అనుభవం కలిగి ఉన్నవారే కానీ , సభ కార్యకలాపాల విషయానికి వస్తే , వేరే వారి మార్గనిర్దేశంలో నడుచుకుంటారు" అని విచారం వ్యక్తం చేశారు.

# డిజిటల్ అగ్రికల్చర్ మిషన్




రైతులకు ఆదాయ మద్దతును పెంచడం ద్వారా రైతుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాలు, దేశంలో వ్యవసాయం వేగంగా, విస్తృతంగా అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. అందులో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ఒకటి. డిజిటల్ గుర్తింపు, సురక్షిత చెల్లింపులు, లావాదేవీలు దేశంలోని డిజిటల్ విప్లవానికి కొత్త బాటలు వేశాయి. ఇటీవలి సంవత్సరాల్లో పాలన తీరును, సేవా పంపిణీ వ్యవస్థను గణనీయంగా మార్చాయి. ఈ పురోగతి ఆర్థిక, ఆరోగ్య సంరక్షణ, విద్య, రిటైల్‌తో సహా వివిధ రంగాలలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ విస్తారిత వ్యవస్థకు మార్గం సుగమం చేసింది. పౌర కేంద్రీకృత డిజిటల్ పరిష్కారాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపింది. ఈ పరివర్తన క్రమంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన గత సెప్టెంబర్ నెల 2వ తేదీన జరిగిన కేంద్ర మంత్రివర్గ కమిటీ గణనీయమైన ఆర్థిక వ్యయం రూ.2,817 కోట్లతో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 1,940 కోట్లు.

డిజిటల్ వ్యవసాయ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి వివిధ కార్యక్రమాలను ఒకే గొడుగు కిందకు తెచ్చే పథకంగా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ను రూపొందించారు. వీటిలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), డిజిటల్ జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (డీజీసీఈఎస్)ని అమలు చేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా, పరిశోధనా సంస్థల ద్వారా ఐటీ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి. ఈ పథకం రెండు మూల స్తంభాలపై రూపొందించారు..అగ్రిస్టాక్, కృషి డెసిషన్ సపోర్ట్ సిస్టం, అదనంగా ఈ మిషన్ సాయిల్ ప్రొఫైల్ మ్యాపింగ్‌ను కలిగి ఉంది. వ్యవసాయ రంగానికి సకాలంలో నమ్మదగిన సమాచారాన్ని అందించడానికి రైతు కేంద్రిత డిజిటల్ సేవలను ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకుంది. సమగ్ర విధానాలు భారతదేశ వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, సామర్థ్యం, స్థిరత్వాన్ని పెంపొందించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటాయి. దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతుల జీవితాలను మార్చగలవు.

**జనక మోహనరావు దుంగ**
**సెల్: 8247045230**

## కల్చరల్, లిటరరీ సంస్థలకు అవకాశం

కళా సంస్థలు ఏవోక కార్యక్రమాలను చేస్తూనే ఉంటాయి. ఎంతో ఖర్చు చేస్తారు. అంతగా ఖర్చు చేసి చేసే కార్యక్రమాలకు గుర్తింపు అవసరం. గుర్తింపు రావాలంటే మీడియాలో ప్రచారం కావాలి. కళా సంస్థలు, సాహిత్య సంస్థలు తాము నిర్వహించిన కార్యక్రమాల వివరాలను కార్యక్రమం అయిన వెంటనే ఫోటోలతో మా మెయిల్ ఐడి కి పంపండి. 'నేడు' దినపత్రికలో ప్రచురిస్తాం. మెయిల్ ఐడి: nedudailynews@gmail.com.

# రైతు భరోసాతో పాటు...

## వర్షాకాలం పంట భరోసా కూడా ఇవ్వాలి మామిళ్ల ఆంజనేయులు డిమాండ్

మెదక్ టౌన్, నేడు న్యూస్: రాష్ట్ర సర్కారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను 15 వేలతోపాటు వర్షాకాలం పంటకు భరోసాను కూడా ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు.రైతు భరోసా పేరుతో ప్రభుత్వం సంవత్సర కాలం పాటురైతులను మభ్యపెట్టిందని అన్నారు. రైతు డిక్లరేషన్ లో సంవత్సరానికి ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని కౌలు రైతులకు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని రైతు బీమా రూ.10 లక్షల రూపాయలకు పెంచుతామని చెప్పారని... వాగ్దానాలు తప్ప అమలు కావడంలేదని మండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతులకు చేస్తామని చెప్పి కేవలం కొంతమంది రైతులకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారని ఎద్దేవా చేశారు.మిగతా రైతులకు ఎగనామం పెట్టిన ఎగవేతల రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లకు ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ పనిముట్లకు సగం ధరకే మా ప్రభుత్వం ఇస్తుందని అనేక రకాలుగా వ్యవసాయదారులను రైతులను మభ్యపెట్టిన ఈ ప్రభుత్వం తమ వాగ్దానాలన్నిటిని తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. రైతు భరోసా మాత్రం ఎకరాకు సంవత్సరానికి 12000 ఇస్తామని ఒక్క సంవత్సరం భరోసాను ఎగగొట్టిన ప్రభుత్వం రైతు వ్యతిరేక రైతులను మోసం చేసే ప్రభుత్వముగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం 15 వేల రూపాయలతో పాటు వర్షాకాలం రైతు భరోసాను కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతు కూలీలకు కూడా తక్షణమే తమ మాట నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందనిన్నారు.





# వణికించిన భూకంపం

టోక్యో: జపాన్ నైరుతి ప్రాంతంలోని క్యూషూ ద్వీపంలో సోమవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రత నమోదైంది. భూకంప కేంద్రం 'మియాజాకి ప్రిఫెక్చర్' ప్రాంతంలో ఉందని అక్కడి వాతావరణశాఖ స్పష్టం చేస్తూ.. సునామీ హెచ్చరికలు సైతం జారీ చేసింది. సముద్రం వద్ద ఒక మీటర్ కంటే ఎక్కువగా అలలు ఎగసిపడే అవకాశం ఉందని పేర్కొన్నది. జాలర్లు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు సముద్ర గర్భంలోని 48 కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే సంస్థ ప్రకటించింది. గతేడాది ఆగస్టులోనే రెండు భూకంపాలు జపాన్‌ను కుదిపేశాయి.

## రచనలకు ఆహ్వానం

మీ అందరి ఆదరణతో 'నేడు' దినపత్రిక ముందుకు సాగుతోంది. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే మీ అందరి సహకారం అవసరం. నేడు దిన పత్రిక రచయితలను, కవులను ప్రోత్సహిస్తుంది. మీరు ఏ రచనలైనా కథ కావచ్చు, కవిత కావచ్చు, వ్యాసం కావచ్చు మాకు పంపండి. దాన్ని పరిశీలించి ఎంపిక చేస్తాం. మీరు మీ రచనను కంపోజ్ చేసి మాకు పంపవచ్చు. మీ రచనలు మెయిల్ ఐడికి పంపండి. nedudailynews@gmail.com

## బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలిగా జల్లి శైలజహరినాథ్



మేడ్చల్ నేడు న్యూస్: మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలుగా మాజీ జడ్పీటీసీ జల్లిశైలజ హరినాథ్ ను బీజేపీ ఎన్నికల ఇంచార్జి మురళీధర్ గౌడ్ ఆదివారం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి కట్టబె ట్టిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.పదవి ఇవ్వడం తో మరింత భాధ్యత పెరిగిందన్నారు.పదవిగా భావించకుండా భాధ్య తగా భావించి మేడ్చల్ జిల్లాలో మేడ్చల్ మున్సిపాలిటీని పార్టీలో అగ్రస్థానంలో నిలి చే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు.బూత్ స్థాయి నుంచి పార్టీనీ బలోపేతం చేయడమే తన లక్ష్యం పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఏ స మస్య అయిన ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి,స మస్యను పరిష్కరించే దిశగా బిజెపి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.

## బిజెపి బయ్యారం మండలం అధ్యక్షుడిగా నాయిని శ్రీనివాస్..

* కొత్తగూడెం జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడుగా మోకాళ్ళ విశ్వేశ్వరరావు నియామకం...



బయ్యారం,నేడు న్యూస్: బిజెపి పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడిగా నాయిని శ్రీనివాస్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల ఇన్చార్జ్, రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మి నారాయణ,కోర్ కమిటీ నాయకులు సోమవారం నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకానికి మరింత రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులకు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడు, పలువురి ఇతర నాయకులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గా బయ్యారం మండలం మొట్ల తిమ్మాపురం గ్రామానికి చెందిన మోకాళ్ళ విశ్వేశ్వరరావుకు నియామక ఉత్తర్వులు అందించినట్లు వారు తెలిపారు.

## పాయం నరసింహారావుకు ఆదర్శ కళా సంస్థ సేవా వారి నంది అవార్డు ప్రధానం



బయ్యారం,నేడు న్యూస్: మండలంలోని అల్లిగూడెం పంచాయతీ పరిధిలో పాయం నరసింహారావు గత కొంతకాలంగా పలు పాటలు, గేయాలు రాస్తూ పలువురి గాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా ఆదర్శ కళాసేవ సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జిన్నారం గ్రామంలో 25వ సిల్వర్ జూబ్లీ పాటల పోటీలను నిర్వహించినట్లు బయ్యారం మండల గ్రామీణ యువకుడు పాయం నర్సింహారావు తెలిపారు, ఈ సందర్భంగా పోటీలలో ఆదర్శ కళాసేవ సంస్థ అధ్యక్షుడు లింగంపల్లి రాజలింగం,సినీ నటుడు గేయ రచయిత తెలం మురళీ మధు, నేరణాల కిషోర్, రేల రవి, రమాదేవి,సిల్వర్ జూబ్లీ నంది అవార్డుకు. పాటమ్మ ,నువ్వే నా ప్రాణం, అందాల సుందరి వే,రంగు రంగుల సంక్రాంతి, మూడు పాటలు ఎంపిక కావడంతో, ఆదర్శ రత్న నంది అవార్డును నర్సింహారావు కు ప్రధానం చేసినట్లు సోమవారం తెలిపారు.సుమా రుగా ఇప్పటి వరకు 250 పాటలు రాసి ,పాడినట్లు వారు తెలిపా రు.దీనితో వారి గ్రామంలో పలువురు, అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీగోదారంగనాథ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

వలిగొండ, నేడున్యూస్: యాదాద్రి భువనగి రి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్య గిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం నందు నిర్వహిస్తున్న అధ్యయనో త్సవాలలో భాగంగా ఈరోజు తేది:13.01. 2025 సోమవారం రోజున శ్రీగోదారంగనాథ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అర్చకు లు,వేదపండితులచే అంగ రంగ వైభవంగా భక్తజన సమూహంతో కన్నుల పండుగగా నిర్వహించడమైనది.అనంతరం నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్ నల్లగొండ వారి చే కూచిపూడి, భరతనాట్యం,చిందు యక్ష గాణ కళాబృందం వారిచే మాయ సుభద్ర నాటకం నిర్వహించడం జరిగింది. దేవస్థా నం చైర్మన్ &కార్యనిర్వహణాధికారి గారిచే శ్రీ గోదారంగనాథ స్వామి వార్లకు పట్టు వస్త్రా లు,తలంబ్రాలు అందచేశారు.జంగారెడ్డి పల్లి వాస్తవ్యులు బద్దం పుల్లారెడ్డి దంపతులచే భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జ రిగినది.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహ ణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్త లు కొడితాల కరుణాకర్,అర్రూర్ వెంకటేష్, రేఖల ప్రభాకర్,మైళ్ల అంజయ్య,బండి రవి కుమార్,గుండు జగన్ మోహన్ రెడ్డి, అంబా ల ఊషయ్య,ఈతాప రాములు,జక్కల కేత మ్మ,కొమిరె బాలేశ్వర్,మాజీ ఎమ్ పి పి నూ తి రమేష్ రాజ్ దంపతులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి అనంతరెడ్డి , మండల నాయకులు, గ్రామ పెద్దలు, అర్చకులు, సి బ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నార ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు.



# జాతరకు ముస్తాబైన 'క్షేత్రగిరి'





* మూడు రోజులపాటు ఆలయంలో జాతర
* పూలతో దేవాలయం అలంకరణ
* శానిటేషన్, పరిశుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్న గ్రామ కార్యదర్శి రవీందర్ రెడ్డి

మేడ్చల్ నేడు న్యూస్: మేడ్చల్ జిల్లా ఘనపూర్ లోని ప్రసిద్ధ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం జాతర ఉత్సవాలకు ముస్తాబయింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలు పూలతో అలంకరించారు. ప్రతి సంవత్సరం వైభోపేతంగా నిర్వహించే ఈ జాతరను ఈ సంవత్సరం సైతం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ జాతరకు మేడ్చల్ లోని అన్ని గ్రామాల ప్రజలు వేలాదిమందిగా తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఈనెల 12న ప్రారంభమైన ఈ జాతర ఈ నెల 15 వరకు జరగనుంది. ఈనెల 12న ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమైన జాతర ఈనెల 15న ముగియనుంది. జాతరలో భాగంగా సోమవారం రోజు ఉదయం గోదా కళ్యాణం, సాయంత్రం కుంకుమార్చనలను నిర్వహించారు. ఈనెల 14న సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 11 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు. సాయంత్రము కుంకుమార్చన కార్యక్రమము ఉంటుందని తెలిపారు. ఈనెల 15న కనుమ పండుగ సందర్భంగా జాతరను నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరవుతారని ఆలయ కార్య నిర్వాహకులు తెలిపారు. వేలాని మంది భక్తుల హాజరై జాతరకు అన్ని ఏర్పాట్లు చేశామని వార్తలు తెలిపారు.

**శానిటేషన్, పరిశుభ్రత పై జాగ్రత్తలు తీసుకుంటున్నాం**

క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం జాతరకు వేలాది మంది భక్తుల హాజరు కానున్న దృష్ట్యా శానిటేషన్ పారిశుద్ధ్య విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని రాజ బొల్లారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా జాతర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి సాధించామని , గ్రామపంచాయతీ సిబ్బందితో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామని కార్యదర్శి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

## పాకాల కొత్తగూడలో జరిగే అఖిలభారత రైతుకూలీ సంఘం



కారేపల్లి నేడు న్యూస్. ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కారేపల్లి కామేపల్లి సంయుక్త కార్యదర్శి భూక్య శివ నాయక్ మాట్లాడుతూ దేశానికి తిండి పెడుతున్న, రైతులు,తమ పండించిన,పంటలకు గిట్టుబాటు ధర లేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు.రైతు ఈ దేశానికి వెన్నుముకని, రైతే,ఈ దేశానికి రారాజు, అని పాలక ప్రభుత్వాలు ఎంతో గొప్పలు చెప్పినప్పటికీ, రైతులను ఆదుకోవడంలో, పాలక ప్రభుత్వాలు, ఎప్పటికప్పుడు రైతులని, మోసం చేస్తూ, వారికి రావాల్సిన టువంటి, అందాల్సినటు,వంటి ఇవ్వాల్సినటువంటి, బెనిఫిట్స్ ఇవ్వడంలో,ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని, గత ప్రభుత్వాల విధంగానే,కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజల ముందట,వాగ్దానం చేసి అధికారం చేపట్టాక, రైతులను,మరోసారి మోసం చేసిందన్నారు. ముఖ్యంగా, రైతులకి రుణమాఫీ రెండు లక్షల రూపాయలని ఏకకాలంలో రుణమాఫీ చేసి, కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయం చేస్తున్న రైతుకు భరోసాని ఇవ్వాల్సిన ప్రభుత్వాలు,ఎలాంటి సహాయ సహకారాలు అందించకుండా నిరాకరిస్తున్న ప్రభుత్వాలు, స్వామినాథన్ సిఫారసు ప్రకారం, రైతు పండించిన,పంట పై 50 /.శాతం అదనంగా ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. తరతరాలుగా సేద్యం చేస్తున్నటువంటి,పోడు భూముల పై,ఆటవిక దాడులు ప్రభుత్వం వైపు నుంచి, పదే పదే రైతుల మీద జరుగుతున్నాయని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో15 లక్షల పోడు భూములను, సాధించి పెట్టామని, అట్టి, భూములకు,పట్టా హక్కుల కోసం, పాలక ప్రభుత్వాల పై, అలుపెరగని పోరాటాలను, రైతు కూలీ సంఘం నిర్వహించిందని గుర్తు చేశారు.మోడీ ప్రభుత్వం వ్యవసాయక నల్ల చట్టాలను, సైతం రైతాంగం విరోచితమైనటు, వంటి,ప్రతిఘటన పోరాటాల రూపంలో, వెనకకు కొట్టి, మోడీ మెడల్ వంచి,సాధించుకున్న విజయాలు సైతం ఉన్నాయని అన్నారు.ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం అని గావు కేకులు పెట్టే కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రశ్నించే గొంతులను అనగదొక్కుతుందని ప్రజా ఉద్యమ నాయకులపై తీవ్రమైన నిర్బంధాన్ని మోపుతుందని అన్నారు.రైతు కూలి హక్కుల కోసం కాసి బోసి కొట్లాడుతున్నటు,వంటి, అఖిల భారత రైతుకూలీ సంఘం ఈనెల 17వ తేదీన, జరిగే కార్యక్రమానికి, ప్రజలు అధిక సంఖ్య లో, కదలి వచ్చి, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జర్పల రామ్ సింగ్ నాయక్, గుర్రం సత్యం,అజ్మీర అశోక్,పిల్లల మర్రి ఓనియా,. మరియు ఏ సక్రం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరికలు



బయ్యారం,నేడు న్యూస్: గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను నడిపిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు గోపన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు సోమవారం జాయిన్ అయ్యారు.మితవాద రివిజనిస్టు రాజకీయాలను వ్యతిరేకిస్తూ రూపొందించిన ప్రతిఘటన పోరాటాలను పురోగమింప చేద్దామని,దున్నేవాడికే భూమి కావాలని ఈ దేశంలో భూమి భుక్తి విముక్తి కోసం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న నాయకత్వంలో సాగుతున్న ఉద్యమంలో చేరడం జరిగిందని అన్నారు. దేశంలో అనేక అసమానతలు, దోపిడీ దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఈ చేరిక సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని ఈ ప్రజా ఉద్యమాలలో విప్లవకారులు అనేక త్యాగాలు చేశారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పది లక్షల ఎకరాలకు పైగా పార్టీ నాయకత్వంలో పోడు భూములు కొట్టించి ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర పార్టీకి ఉందని అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో నిర్మించిన ప్రజా ఉద్యమంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తమ వంతు పాత్రను పోషిస్తున్నారని రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్. జిల్లా నాయకులు డి ఉపేందర్. ఆలకుంట్ల సాయిలు. బిక్షపతి. దొడ్డ రాజు. భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి



మెదక్ టౌన్,నేడున్యూస్: క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడుతాయని క్రికెట్ టోర్ని స్పాన్సర్డ్ రంగోలి వెంకటేశం అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని ఔరంగబాద్ ( మొదటి వార్డులో) శివారులో మూడు రోజుల పాటు క్రికెట్ టోర్ని జరిగింది. నేడు ఫైనల్ సందర్భంగా రంగోలి వెంకటేశం చేతుల మీదుగా విన్నర్ రన్నర్ కప్ లను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి విచ్చేసి వెంకటేశం మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత తో పాటు ఉల్లాసం లభిస్తుందన్నారు. యువత క్రీడలతో పాటు చదువుల్లో రాణించి వార్డుకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అయన కోరారు.వార్డు అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తి తో ఆటలు ఆడాలన్నారు. ప్రతిసారి క్రీడలు నిర్వహించాలని అయన కోరారు.ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్ లో రాజేష్ టీం -భరత్ కౌశిక్ టీం లు తలపడగా భరత్ కౌశిక్ టీం గెలుపొందింది.గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు రాజేష్,నరేష్, మురళి, రాజు, విష్ణు, వంశీ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నృత్య కళాకారిణి మోక్షాధృతికి స్వర్ణనంది అవార్డు

ఘట్ కే సర్, నేడు న్యూస్: నృత్యం పట్ల ఆసక్తి, అభిరుచితో పాటు కళానైపుణ్యానికి మెరుగులు దిద్దుకుని శాస్త్రీయ నృత్యంలో రాణించిన కూచుపుడి నాట్య కళాకారిణి మోక్షాధృతి అభినందనీయురాలని మాజీ న్యాయమూర్తి బుర్గుల మధుసూదన్ తెలిపారు. నగరంలోని శ్రీత్యాగరాయ గానసభలో మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో స్వర్ణనంది అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ న్యాయమూర్తి మధుసూదన్, రిటైర్డ్ ఐఎస్ అధికారి ఆర్ వి చంద్రవదన్, సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞశర్మ, ప్రముఖ కూచిపూడి నాట్య గురువు పి జాన్సీరామ్ లు పాల్గొన్నారు. అభిరుచి అంకిత భావంతో పాటు కఠోర శ్రమ ఉన్నప్పుడే జాతీయ, అంతర్జాతీ స్థాయికి చేరుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా జరిగిన నృత్య ప్రదర్శనలో ఎన్ ఎఫ్ సి నగర్ కు చెందిన మోక్షా ధృతి అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన కుమారి మోక్షాధృతి స్వర్ణనంది అవార్డు అందుకున్నారు. శాస్త్రీయ నృత్యంలో రాణించేందుకు అసాధారణమైన నృత్య ప్రదర్శనలు చేయాలని, పట్టుదల, క్రమ శిక్షణ కలిగిన ప్రతి ఒక్కరు అత్యంత ప్రతిష్టాత్మకమైన గుర్తింపు పొందుతారని చెప్పారు. నృత్య ప్రదర్శనలో కుమారి మోక్షాధృతి నృత్య ప్రదర్శనను దైవజ్ఞ శర్మ అభినందించారు. ఈ సందర్భంగా నాట్యగురువు జాన్సీరామ్ ను శాలువాలు, పూలమాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి శేషుబాబు, సజని వల్లభనేని, నిర్వహకులు, నాట్యగురువులు, తల్లిదండ్రులు, నృత్య కళాకారణీలు పాల్గొన్నారు.




## ఎల్లమ్మ ఆలయ హుండీ చోరీ చేసిన దొంగలు అరెస్ట్

* చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు
* 24 గంటల్లోనే నగదు ఆభరణాలు రికవరీ
* ఎస్సై మహమ్మద్ గౌస్



కొల్చారం. నేడు న్యూస్: మండల కేంద్రం కొల్చారం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీని శుక్రవారం రాత్రి చోరీ చేసిన దొంగలను చాకచక్యంగా 24 గంటల్లోనే పోలీసులు దొంగలను పట్టుకున్నారు. సోమవారం నాడు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన దూదేకుల అప్సర్, మరియు మెదక్ పట్టణంలోని కుమ్మరి గడ్డకు చెందిన గోవిందు గారి ప్రవీణ్ లను ఫింగర్ ప్రింట్ ఆధారంగా చాకచక్యంతో పట్టుకొని స్టేషన్ కు తరలించారు. వారిని విచారించగా ఉండిని చోరీ చేసి మరియు బంగార ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు ఒప్పుకొనగా కేసు నమోదు చేసి మెదక్ కోర్టుకు రిమాండ్ పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా హుండీలోని నగదు పది వేలు, ముక్కుపుడకను రికవరీ చేసుకున్నట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకొనుటకు శ్రమించిన శేఖర్,మహేష్, డానియల్ లను ఎస్సై అభినందించారు. మండల పరిధిలోని ఆలయాల వద్ద సీసీ కెమెరాలు కచ్చితంగా అమర్చుకోవాలని ఎస్సై తెలిపారు.

## అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి



మొయినాబాద్,నేడున్యూస్: మండల పరిధిలోని చిలుకూరు గ్రామ పరిధిలో ఓ మధ్యం దుకాణం వద్ద వ్యక్తి అనుమానస్పదస్థితిలో మృతి చెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. చిలుకూరు గ్రామస్థులతో పాటు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిలుకూరు గ్రామానికి చెందిన బ్యాగరి మల్లేష్(45) గ్రామ పరిధిలో గల చిలుకూరు బాలాజీ కమాన్ వద్ద ఉన్న మధ్యం దుకాణంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగానే అదివారం రాత్రి మధ్యం దుకాణం మూసివేసే సమయంలో పరిసరాలను శుభ్రం చేసి చెత్తచెదరాన్ని ఒకదగ్గర ఉంచి దుకాణం వెనకాలనే వేసి కాల్చివేసే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మంటల్లో పడిపోయాడు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో బ్యాగరి మల్లేష్ శరీరం మొత్తం కాలిపోయి మృతిచెందాడు. స్థానికులు కొందరు ఉదయం గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కూలీపనులు చేయనిదే పూటగడవని తమ కుటుంబ పెద్ద దిక్కు మృతి చెందడంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నవాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు హరీష్



కొల్చారం,నేడున్యూస్: కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో నిరుపేద రైతు కుటుంబమైన నగరం నవాజ్ గారి ఇల్లు ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో తగిలిపోవడం జరిగింది సుమారు రెండు లక్ష వరకు ఆస్థి నష్టం జరిగింది.అయిన ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారికుడా అక్కడికి వెళ్లకుండా పంచనామ చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది ఇట్టి విషయం భారతీయ జనతా పార్టీ విషయం దృష్టిలోకి రాగా మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ పరామర్శించడం, తన వంతుగా ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారికి వెంటనే ఇళ్ళు మంజూరు చేసి వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి అని , స్పందించిన అధికారులు మీద చర్య తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ కొల్చారం మండల శాఖ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగాయి పేట బూత్ అధ్యక్షులు ఆంజనేయులు,బీజేపీ పార్టీ నాయకులు,లింగం,గంగరాజ్,సాయి,శ్రీశైలం,వెంకట్,సాయి బాబా గౌడ్,పూల్ సింగ్, రమేష్, వెంకటయ్య మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు

✻ నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



పీర్జాదిగూడ, నేడున్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలు, పీర్జాదిగూడ నగర ప్రజలకు 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగర 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నేడు ప్రతినిధితో మాట్లాడారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ మకర సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో విలసిల్లాలని రాష్ట్ర, నగర ప్రజలందరికీ, నగర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరారు. రాష్ట్ర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అన్ని విభాగాల అధికారులు, అనధికారులు, అభిమా నులకు పేరుపేరునా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజే స్తున్నట్లు కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వివరించారు.

## ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు



కారేపల్లి,నేడున్యూస్: భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా పోలంపల్లి పంచాయతీ. సింగరేణి మండలం లోని, ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.భోగి మంటలు వేసేటప్పుడు,పతంగులు ఎగరేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకోవలసిందిగా మాజీ సర్పంచ్ భద్రునాయక్మరొకసారి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

## మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

- నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ నగర కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి



పీర్జాదిగూడ, నేడు న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలు, పీర్జాదిగూడ నగర ప్రజలకు కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగర కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి నేడు ప్రతినిధితో మాట్లాడారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ మకర సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో విలసిల్లాలని రాష్ట్ర, నగర ప్రజలందరికీ, నగర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరారు. రాష్ట్ర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అన్ని విభాగాల అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కోసం సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి వివరించారు.

## మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు



- శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

బోడుప్పల్ నేడు న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోడుప్పల్ నగర డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోడుప్పల్ నగర డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ నేడు ప్రతినిధితో మాట్లాడుతూ.. ఈ మకర సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో విలసిల్లాలని వారు రాష్ట్ర, నగర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరారు. రాష్ట్ర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అన్ని విభాగాల అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు వివరించారు.

## మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్



పీర్జాదిగూడ, నేడు న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, పీర్జాదిగూడ నగర ప్రజలకు నగర మేయర్ అమర్ సింగ్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ నేడు ప్రతినిధితో సోమవారం మాట్లాడుతూ.. ఈ మకర సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో విలసిల్లాలని రాష్ట్ర, నగర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అన్ని విభాగాల అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మేయర్ అమర్ సింగ్ వివరించారు.

## జాటోత్ హుసేన్ నాయక్‌ను కలిసిన ధోని నాయక్



కారేపల్లి,నేడున్యూస్. పి యస్ ర్ యూత్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకుడు ధోని నాయక్ కలిసి సింగరేణి మండలం లో గిరిజన ప్రజల కు ఉపాధి అవకాశాలు కలిపించాలని, అభివృద్ధి కి సంహరించాలని కోరారు. ఈ సందర్భంగా సంక్రాతి శుభాకాంక్షలు మిఠాయ్ తినిపించి సలవతో సన్మానం చేశారు.

# హెచ్-1బీ వీసాలపై ఆధార పడం.. తేల్చేసిన హెచ్‌సీఎల్ టెక్..!




హెచ్-1బీ వీసాపై ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో భారత ఐటీ కంపెనీలకు హెచ్-1బీ వీసాల జారీపై ప్రభావం పడుతుందని తెలుస్తోంది. దీనిపై హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ రామచంద్రన్ సుందరరాజన్ స్పందిస్తూ.. తమ సంస్థ హెచ్-1బీ వీసాలపై ఆధారపడి పని చేయబోదని సోమవారం మీడియాకు చెప్పారు. ట్రంప్ హయాంలో ఐటీ బిజినెస్ మీద ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు.'అమెరికాలో పని చేస్తున్న మా ఉద్యోగుల్లో దాదాపు 80శాతం స్థానికులే. ఐటీ పరిశ్రమలో హెచ్1 బీ వీసాపై మా కంపెనీ ఆధారపడటం తక్కువ. ఇది ఇప్పుడు కొత్తేమీ కాదు. నాలుగేండ్ల క్రితం ఇదే పరిస్థితి ఎదురైంది. మేం ఉద్యోగుల నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇస్తూ స్వావలంభన సాధించాం'అని రామచంద్రన్ సుందర రాజన్ చెప్పారు. ప్రతియేటా తమ సంస్థకు జారీ చేస్తున్న హెచ్-1బీ వీసాల సంఖ్య దీన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ప్రతియేటా తమ సంస్థకు జారీ అయ్యే హెచ్-1బీ వీసాలు 500-1000 మధ్యే ఉంటాయన్నారు. సోమవారం ప్రకటించిన మూడో త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ రూ.4,591కోట్ల నికర లాభం గడించింది.

## నాలుగు రోజుల్లో రూ.24.69 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హుష్‌కాకి..!

దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజులుగా 'బేర్'మంటున్నాయి. నాలుగు సెషన్లలో ఇన్వెస్టర్లు రూ.24.69 లక్షల కోట్ల సంపద కోల్పోయారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, నిరంతరం విదేశీ నిధుల ఉపసంహరణతోపాటు ఉద్యోగాల కల్పన మెరుగుదలతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గింపు అవకాశాలు సన్నగిల్లాయి. మరోవైపు, ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ గత రెండేండ్లలో తొలిసారి జీవిత కాల కనిష్టానికి పతనమైంది.ఫలితంగా ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలహీన పడింది. దీంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ గత శుక్రవారం.. 1048.90 పాయింట్ల నష్టంతో 76,330.01 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.24,69,243.3కోట్లు కోల్పోయి రూ.4,17,05,906.74 కోట్ల వద్ద నిలిచింది. అంతే కాదు శుక్రవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4.82 లక్షల కోట్ల డాలర్ల దిగువకు పతనమైంది. సోమవారం ఇన్వెస్టర్లు రూ.12.61 లక్షల కోట్లు కోల్పోయారు.సెగెటివ్ సెంటిమెంట్ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ నెలలో రూ.20 వేల కోట్ల విలువ గల పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. రష్యా ముడి చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ 1.43 శాతం పుంజుకుని 80.90 డాలర్ల వద్ద ట్రేడయింది. బీఎస్ఈలో 3562 షేర్లు నష్టపోగా, 555 స్టాక్స్ లాభ పడ్డాయి. మరో 131 స్టాక్స్ యథాతథంగా కొనసాగాయి.



## హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..?



పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. వరుసగా ఐదో సెషన్‌లో ధరలు పెరిగాయి. సోమవారం మార్కెట్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ రూ.100 పెరిగి.. తులానికి రూ.80,660కి చేరింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో బంగారం ధర రూ.1,660 వరకు వరకు పెరిగింది. ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో రూపాయి బలహీనపడింది. దాంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యాపై విధించి కొత్త ఆంక్షల కారణంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దాంతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి. అలాగే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో చాలామంది మంది బంగారంపై పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు.దీనికి తోడు వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండడంతో బంగారం ధర విపరీతంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.73,550కి చేరింది. 24 క్యారెట్ల పసిడి రూ.80,220 మార్క్‌ని దాటింది. చెన్నైలో 22 క్యారెట్స్ పసిడి రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్స్ బంగారం రూ.80,070కి చేరింది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం రూ.73,400 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.80,070కి పెరిగింది. ఇక వెండి ధర సైతం భారీగా పెరిగింది. రూ.వెయ్యి పెరిగి.. కిలోకు రూ.1.02లక్షలు పలుకుతున్నది.

# బిజినెస్




## ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 16శాతం వృద్ధి..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 15.88 శాతం వృద్ధి చెందాయి. 2024 ఏప్రిల్ నుంచి ఈ నెల 12వ తేదీ వరకూ సుమారు రూ.16.90 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నులు వసూలయ్యాయని కేంద్ర ప్రభుత్వం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. నాన్ కార్పొరేట్ పన్నులు.. ప్రధానంగా వ్యక్తిగత ఆదాయం పన్ను రూ.8.74లక్షల కోట్ల పై చిలుకు వసూలైందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) తెలిపింది. గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ నెల 12వరకూ నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు సుమారు రూ.7.68లక్షల కోట్లు అని వెల్లడించింది. నెట్ సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ (ఎస్‌టీటీ) రూపేణా రూ.44,538 కోట్లు వసూలైందని సీబీడీటీ తెలిపింది. ఇదే కాలంలో టాక్స్ రీఫండ్స్ 42.49 శాతం వృద్ధితో రూ.3.74లక్షల కోట్లకు చేరుకున్నాయి.గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈనెల 12 వరకూ స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 20 శాతం వృద్ధితో రూ.20.64 లక్షల కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.22.07లక్షల కోట్లు ఉంటాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నారు. ఇందులో కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.10.24లక్షల కోట్లు, వ్యక్తిగత ఆదాయం పన్ను, ఇతర పన్ను వసూళ్లు రూ.11.87 లక్షల కోట్లు ఉంటాయని కేంద్రం అంచనా వేసింది.

## నాలుగు నెలల కనిష్టానికి డిసెంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం..!



ఆహార వస్తువుల ధరలు తగ్గడంతో డిసెంబర్ నెల రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగి వచ్చింది. నవంబర్‌లో 5.48 శాతంగా నమోదైన రిటైల్ ద్రవ్యోల్బణం.. డిసెంబర్ నెలలో 5.22 శాతానికి దిగి వచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంతో 14-నెలల గరిష్ట స్థాయికి చేరుకున్న రిటైల్ ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో పతనమైంది. డిసెంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్బీఐ అంచనాలకు అనుగుణంగా 2-6 శాతం మధ్యకు దిగి వచ్చింది.కూరగాయలు, పప్పు ధాన్యాలు, చెక్కెర, తృణ ధాన్యాల ధరలు తగ్గడం వల్లే డిసెంబర్ ఆహార ద్రవ్యోల్బణం గణనీయంగా దిగి వచ్చింది. కన్‌ఫెక్షనరీ, పర్సనల్ కేర్ ధరలు దిగి వచ్చాయి. గ్రామీణ ద్రవోల్బనం 5.76 శాతంగా ఉంటే, పట్టణ ద్రవ్యోల్బణం 4.58 శాతంగా రికార్డైంది.

# స్పోర్ట్స్

## రెండు తరాల క్రికెటర్ల మధ్య పోలిక సాధ్యం కాదు..

* మాజీ కెప్టెన్ కపిల్ దేవ్



టీమిండియా రెండు తరాల క్రికెటర్లను పోల్చి చూడలేమని మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌ను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. దీనిపై సైతం స్పందించేందుకు నిరాకరించారు. 1991-92లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కపిల్ దాదాపు 300 ఓవర్లు బౌలింగ్ చేశాడు. టెస్ట్ ఫార్మాట్‌లో 400 వికెట్లు తీసిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించారు. భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వెన్ను నొప్పి కారణంగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన టెస్టు సెకండ్ ఇన్నింగ్‌లో బౌలింగ్ చేయలేకపోయాడు. ఈ సిరీస్‌లో బుమ్రా 150 ఓవర్లకుపైగా 32 వికెట్లు పడగొట్టాడు. రెండు తరాల మధ్య పోలిక ఉండకూడదని.. దాంతో అవసరం లేదన్నారు. ప్రస్తుత కాలంలో ఆటగాళ్లు రోజునే 300 పరుగులు చేస్తున్నారని.. ఇది తమకాలంలో జరుగలేదని.. దాంతో రెండు తరాల ఆటగాళ్ల మధ్య పోలిక సాధ్యం కాదన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ఫామ్‌తో విమర్శల పాలవుతున్న కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీ భవితవ్యంపై ఊహాగానాలున్నాయి.ఇద్దరూ సీనియర్లని.. వారి భవిష్యత్‌ను వారే నిర్ణయించుకోగలరని మాజీ కెప్టెన్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో తొమ్మిది ఇన్నింగ్స్‌లో కోహ్లీ 190 పరుగులు చేయగలిగాడు. ఆఫ్ స్టంప్ ఆవల బంతిని వెంటాడుతూ పదేపదే క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. కెప్టెన్ రోహిత్ గణాంకాలు మరింత ఆందోళనకరంగా ఉన్నాయి. మూడు మ్యాచుల్లో ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు చేశాడు. దాంతో ఐదో టెస్టుకు దూరమయ్యాడు. రోహిత్ స్థానంలో కెప్టెన్‌గా ఎవరు రేసులో ఉంటారన్న ప్రశ్నకు సమాధానాలిచ్చారు. ఇందులో ఎలాంటి వివాదాలు ఉండకూడదని.. కెప్టెన్ ఎవరూ అయినా పూర్తి సమయం తీసుకోవాలన్నారు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌లో యశస్వి, పంత్ వంటి డాషింగ్ బ్యాట్స్‌మెన్‌లకు చోటు కల్పించకపోవడంపై స్పందిస్తూ.. మరొకరి నిర్ణయంపై తాను ఏమీ చెప్పదలచుకోలేదన్నారు. సెలెక్టర్లు కొంత ఆలోచించిన తర్వాతే జట్టును ఎంపిక చేశారని.. తాను ఏదైనా చెబితే వారిని విమర్శించడమే అవుతుందని.. తాను ఎవరినీ విమర్శించాలనుకోవడం లేదని మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ చెప్పుకొచ్చారు.



## హార్దిక్ పాండ్యాతో జాన్వీ కపూర్ డేటింగ్..? నిజమేంటంటే..?

క్రికెటర్ హార్దిక్ పాండ్యా, స్టార్ నటి జాన్వీ కపూర్ ( డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. అందుకు కారణం ఇద్దరూ చనువుగా ఉన్న ఫొటోలు వైరల్ కావడమే. వీరిద్దరూ కలిసి ఇటీవలే మాల్దీవుల్లో విహరించినట్లు ఆ ఫొటోలను బట్టి తెలుస్తోంది. జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించారు.

ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు హార్దిక్ – జాన్వీ పీకల్లోతు ప్రేమలో ఉన్నారంటూ మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. దీంతో రంగంలోకి దిగిన నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ ఫొటోలు నిజం కాదని తేల్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవిగా తేల్చింది. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ వచ్చిన వార్తలు కేవలం పుకార్లు మాత్రమే అని స్పష్టమైంది.

కాగా, హార్దిక్ పాండ్యా ఇటీవలే తన భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తన దృష్టిమొత్తం కెరీర్‌పైనే పెట్టాడు. ఇక జాన్వీ కపూర్ వరుస బాలీవుడ్ ప్రాజెక్టులతోపాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా మారిపోయింది.



## విరాట్‌కు పాక్‌తో మ్యాచ్ ఉందని చెప్పండి..!







భారత జట్టు స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ గత కొద్దికాలంగా ఫామ్‌లేమితో ఇబ్బందిపడుతున్నాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లోనూ చెత్త ఫామ్‌తో విమర్శల పాలయ్యాడు. ఆ తర్వాత టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ తీసుకుంటాడని ప్రచారం జరుగుతున్నది. టీమిండియా త్వరలోనే ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడనున్నది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు దుబాయికి వెళ్తుంది. వన్డే సిరీస్‌తో విరాట్ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, కోహ్లీకి పాకిస్థాన్ మాజీ బౌలర్ అక్తర్ కీలక సూచనలు చేశాడు. మళ్లీ బ్యాట్ పరుగుల వరద ఎలా పారించగలడో చెప్పాడు.చాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభం కానున్నది. భారత్, పాకిస్థాన్ గ్రూప్-ఏలో ఉన్నాయి. దుబాయి వేదికగా ఫిబ్రవరి 23న రెండు జట్ల మధ్య మ్యాచ్ జరుగనున్నది. అక్తర్ మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ తిరిగి ఫామ్‌లోకి రావాలనుకుంటే.. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఉందని చెప్పాలని సూచించాడు. పాకిస్థాన్‌పై విరాట్ చెలరేగి ఆడిన విషయాన్ని గుర్తు చేశాడు. మెల్‌బోర్న్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడని.. మళ్లీ బ్యాట్‌తో రాణిస్తాడని షోయబ్ తెలిపాడు. పాకిస్థాన్‌పై వన్డేల్లో విరాట్‌కు మంచి రికార్డే ఉన్నది. 16 మ్యాచుల్లో మూడు సెంచరీలు చేసి.. 678 పరుగులు చేశాడు. టీ20 ఫార్మాట్‌లో పాకిస్తాన్‌పై కోహ్లీ అత్యధిక పరుగులు చేశాడు. 70.28 సగటుతో 492 పరుగులు చేశాడు. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో పెర్త్ టెస్ట్‌లో మినహా మిగతా మ్యాచుల్లో రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌ల్లో తొమ్మిది ఇన్నింగ్స్‌లలో అతను 190 పరుగులు మాత్రమే చేశాడు.

**భారత్-పాక్ పోటీపై..**

టీమిండియా, భారత్ పాకిస్థాన్ మధ్య గట్టి పోటీ ఉంటుందని అక్తర్ పేర్కొన్నాడు. దుబాయిలో జరుగబోయే మ్యాచ్‌లో రెండు జట్ల మధ్య మంచి పోటీ ఉంటుందని ఆశిస్తున్నానన్నాడు. భారత్ తరపున విరాట్, పాక్ తరపున బాబర్ ఆజామ్ పరుగులు.. జస్ప్రీత్ బుమ్రా, షహీన్, నసీమ్ బెస్ట్ బౌలింగ్‌ను ఊహించుకోవాలని సూచించాడు. సైమ్ అయూబ్, ఫఖార్ జమాన్ ఓపెనింగ్ చేస్తే ఇతర జట్లకు ప్రమాదకరమని పేర్కొన్నాడు.

ఇద్దరు కలిసి ఆడడం చూసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపాడు. భారత్, పాక్ జట్టులో బెస్ట్ జట్టు ఏదో చెప్పాలని కోరగా.. రెండు ఇష్టమేనని చెప్పాడు.

## టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా గాడినపడడం సవాలే



టెస్టుల్లో భారత జట్టు ఇబ్బందిపడుతోందని బీసీసీఐ కొత్త కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా అంగీకరించారు. రెడ్ బాల్ ఫార్మాట్‌లో జట్టు మళ్లీ గాడినపడడం ఓ సవాల్‌గా అని పేర్కొన్నారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టుల్లో టీమిండియా ఘోరంగా ఓటమిపాలైంది. దాంతో ప్రపంచ టెస్ట్ చాంపియన్స్ షిప్ ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరిగే సిరీస్, చాంపియన్స్ ట్రోఫీపై దృష్టి సారించామని.. బీసీసీఐ నిపుణులతో మాట్లాడి సానుకూల ఫలితాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తుందని సైకియా పేర్కొన్నారు.భారత్ సిరీస్‌ల వారీగా ముందుకు వెళ్తుందని.. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరిగి పరిమిత ఓవర్ల సిరీస్‌పై దృష్టి సారిస్తుందన్నారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లో టీమిండియా బాగా రాణించలేదని అందరికీ తెలుసునని.. ఇదే పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ప్రస్తుతం స్వదేశంలో ఇంగ్లాండ్‌తో సిరీస్ ఉంటుందని.. ఆ తర్వాత దుబాయి వేదికగా చాంపియన్స్ ట్రోఫీలో ఉడాల్సి ఉందని.. ఒకేసారి ఒక టోర్నమెంట్ గురించి మాత్రమే ఆలోచిస్తున్నామని తెలిపారు. గత రెండురోజుల్లో చాలా అంశాలపై చర్చించామని.. ఎదురైన ఎదురుదెబ్బల నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. చర్చల్లో సానుకూల ఫలితాల కోసం నిపుణుల అభిప్రాయాన్ని తీసుకుంటున్నామని చెప్పారు. ఐసీసీ అధ్యక్షుడు, మాజీ బీసీసీఐ కార్యదర్శి జై షా బాధ్యతలను తాను ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నానన్నారు.ఆదివారం జరిగిన బీసీసీఐ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సైకియా కార్యదర్శిగా నియామకమయ్యారు. జై షా స్థానంలో సైకియా బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శి పోస్టుకు నామినేషన్స్ ఆహ్వానించగా.. సైకియా ఒక్కరే దాఖలు చేశారు. దాంతో ఆయన ఏకగ్రీవమైంది. అలాగే ప్రభతేజ్ సింగ్ భాటియా కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఆశిష్ షెలార్ స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. షెలార్ మహారాష్ట్రలోని దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దాంతో ఆయన బీసీసీఐలో పదవిని వదులుకున్నారు.

## విరాట్ కోహ్లీ వల్లే అంబటి రాయుడి కెరీర్ నాశనం..!



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీపై మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప సంచలన వ్యాఖ్యలు చేశాడు. 2019 వరల్డ్ కప్ జట్టులో తెలుగు క్రికెటర్ అంబటి రాయుడుకు అవకాశం దక్కకపోవడానికి విరాట్ కోహ్లీయే కారణమని ఆరోపించాడు. అతని కెరియర్ నాశనం అవడానికి కారణం విరాట్ కారణమని వ్యాఖ్యానించాడు. రాయుడు అంటే కోహ్లీకి నచ్చదని.. అందుకే 2019 వన్డే ప్రపంచకప్ జట్టు నుంచి చివరి నిమిషంలో తప్పించినట్లుగా ఊతప్ప తెలిపాడు. ఆ వరల్డ్ కప్ జట్టులో రాయుడికి ఎంపికయ్యే అవకాశాలు చాలా ఎక్కువగానే ఉన్నాయి. అయితే, జట్టును ప్రకటించిన సమయంలో పేరు మాత్రం కనిపించలేదు. దాంతో మనస్థాపానికి గురైన రాయుడు ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెటర్ నుంచి గుడ్‌బై చెప్పాడు. అతని స్థానంల్ ఆల్‌రౌండ్ విజయ్ శంకర్‌కు అవకాశం ఇచ్చింది. అతను బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్ చేయగల త్రీడీ ప్లేయర్ అంటూ అప్పటి చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రెస్‌మీట్‌లో పేర్కొన్నారు.ఓ ఇంటర్వ్యూ రాబిన్ ఊతప్ప మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీకి ఎవరైనా నచ్చకపోయినా అతన్ని పక్కనపెట్టేస్తాడని.. తనకు సరిగా అనిపించకపోయినా అవకాశాలు ఇవ్వడని.. అందుకు అంబటి రాయుడు ఉదాహరణ అని తెలిపాడు. ప్రతి ఆటగాడు ఈ స్థాయికి వచ్చేందుకు కష్టపడి పని చేస్తాడని.. అయితే, ప్రతి ఒక్కరికీ సొంత ప్రాధాన్యతలు ఉంటాయని.. వాటిని తాను సైతం అంగీకరిస్తానని.. కానీ, అవకాశాలు లేకుండా చేయడం ఏమాత్రం సరికాదని ఊతప్ప పేర్కొన్నాడు. రాయుడికి ప్రపంచకప్ జెర్సీలతో పాటు కిట్‌ను సైతం అందించారని.. అంతా సిద్ధమైపోయిన వేళ.. ఏ క్రికెటర్ అయినా ప్రపంచకప్‌లో ఆడుతామనే అనుకుంటారని.. కానీ, రాయుడిని ఎంపిక చేయకుండా కోహ్లీ అడ్డుకున్నాడని.. అదిమాత్రం తనకు ఏమాత్రం నచ్చలేదని ఊతప్ప చెప్పాడు.

అయితే, రాయుడిని ఇంటికి పంపి.. ముఖంపైనే జట్టులోకి రాకుండా తలుపులు మూసేయడం తప్పు, అన్యాయమని తెలిపాడు. ఇలాంటి నిర్ణయాలు మనస్తత్వాన్ని ప్రభావితం చేస్తాయని అర్థం చేసుకోవాలన్నాడు. నిర్ణయంతో ఒకరి విశ్వాసంపై దెబ్బతీశారని.. ఈ నిర్ణయం వెనుక ఉన్న ఆలోచన ఏంటీ? అంటూ ప్రశ్నించాడు. ఇక 2019 వన్డే ప్రపంచకప్ జట్టులో తనకు చోటు సెలక్షన్ కమిటీ వల్లే తనకు చోటు దక్కలేదని గతంలో అంబటి రాయుడు ఆరోపించాడు. ఎమ్మెస్కే ప్రసాద్ కారణంగా అన్యాయం జరిగిందని పేర్కొన్నాడు. అయితే, తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెస్కే ఖండించాడు. రాయుడు తనను అపార్థం చేసుకున్నాడని.. సెలెక్టర్లతో పాటు కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా జట్టు ఎంపికలో కీలక పాత్ర పోషించాడని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.

## చాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా కమ్మిన్స్..

ఈ ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి క్రికెట్ ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుకు కెప్టెన్‌గా పాట్ కమ్మిన్స్‌కు బాధ్యతలు అప్పగించింది. ఇటీవల టెస్టుల్లో గాయపడిన ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్‌కు సైతం జట్టులో చోటు కల్పించింది. ఓపెనర్ జేక్ ఫ్రేజర్, మెక్‌గర్క్‌కు సైతం జట్టులో చోటు దక్కింది. పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పేలవమైన ఫామ్‌తో జాతీయ జట్టుకు దూరం కాగా.. మళ్లీ చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసింది. క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించిన జట్టులో ఆల్‌రౌండర్లు, ఫాస్ట్ బౌలర్లతో పాటు స్టార్ బ్యాటర్స్‌తో జట్టు పటిష్టంగా కనిపిస్తున్నది.ఈ సందర్భంగా ఆసిస్ చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిల్ మాట్లాడుతూ.. వన్డే ప్రపంచకప్, వెస్టిండ్ సిరీస్, ఇంగ్లాండ్ పర్యటనలో విజయవంతమైన జట్టు ఇదని తెలిపారు. పాకిస్థాన్ సిరీస్‌లోనూ విజయవంతమైన ఆటగాళ్లతో కూడిన సమతుల్య, అనుభవజ్ఞులైన జట్టని.. పాక్‌లోని పరిస్థితులకు అనుగుణంగా బెస్ట్ టీమ్‌ని ఎంపిక చేశామన్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి మొదలుకానున్నది. పాకిస్థాన్‌తో పాటు దుబాయి వేదికగా జరుగనున్నది. టీమిండియా మ్యాచులు



దుబాయిలో జరుగుతాయి. ఇక చాంపియన్స్ ట్రోఫీకి ఇటీవల ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లను ప్రకటించారు. ఈ ఈవెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటాయి. ఎనిమిది జట్లను రెండేసి గ్రూపులుగా విభజించారు.ఆస్ట్రేలియా జట్టు ఇదే..పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), అలెక్స్ క్యారీ (వికెట్ కీపర్), నాథన్ ఎల్లిస్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లబుషేన్, మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, ఆడమ్ జంపా, మార్కస్ స్టొయినిస్, మిచెల్ స్టార్క్.

## చాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా జట్టు ఎంపిక..

ఈ ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా జట్టును ప్రకటించింది. టెంబా బావుమా నాయకత్వంలో ఐసీసీ ఈవెంట్‌లో దక్షిణాఫ్రికాలోకి బరిలోకి దిగనున్నది. గాయాలతో జాతీయ జట్టుకు దూరమైన ఫాస్ట్ బౌలర్లు లుంగీ ఎంగిడీ, అన్రిచ్ అన్రిచ్ నోర్జేను సైతం ఎంపిక చేసింది. జట్టుల్లో ఐదుగురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు స్పిన్నర్లకు అవకాశం ఇచ్చింది. బావుమా నాయకత్వంలో దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో చాంపియన్స్ ట్రోఫీలోనూ టీమ్ కప్ నెగ్గాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నది. చాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్థాన్‌తో కలిసి గ్రూప్-బీలో ఉంది.

**ఇద్దరు ఫాస్ట్ బౌలర్ల రీ ఎంట్రీ..**

గత నెలలో అన్రిచ్ కాలికి గాయమైంది. దాంతో పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఎన్గిడీ సైతం గాయం కారణంగా శ్రీలంక, పాకిస్థాన్‌తో జరిగిన వన్డే దూరమయ్యాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు చేరింది. ఆ సమయంలో జట్టు ప్రదర్శన అద్భుత ప్రదర్శన చేసింది. సెమీ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఖంగుతిన్నది. ఆ టోర్నమెంట్‌లోనూ టెంబా బావుమా కెప్టెన్‌గా వ్యవహరించాడు. చాంపియన్స్ ట్రోఫీకి సైతం బావుమానే కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. ఫిబ్రవరి 19న చాంపియన్స్ ట్రోఫీ మొదలుకానున్నది. ప్రొటీస్ జట్టు తొలి మ్యాచ్‌ను 21న కరాచీలో ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత 25న రావల్పిండిలో ఆస్ట్రేలియాతో, మార్చి 1న ఇంగ్లాండ్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లు ఆడుతుంది.

**జట్టులోకి ముగ్గురు స్పిన్నర్లు.. ఐదుగురు ఫాస్ట్ బౌలర్లు..**

ఉపఖండం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దక్షిణాఫ్రికా సెలెక్టర్లు ముగ్గురు స్పిన్నర్లతో పాటు ఐదుగురు ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేశారు. ఇటీవల గాయపడ్డ ఫాస్ట్ బౌలర్ నాండ్రే బర్గర్ జట్టులో అవకాశం ఇవ్వలేదు. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు జట్టులో వీలైనంత ఎక్కువ మంది ఆల్ రౌండర్లను ప్రాధాన్యం ఇచ్చింది. ఈ క్రమంలోనే రీహాబిలిటేషన్‌లో ఉన్న వియాన్ ముల్డర్‌కు సైతం ఎంపిక చేసింది. శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో చేతికి గాయమైంది. ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చాడు. తాజాగా ఫియోజియో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసింది. జట్టులో కేశవ్ మహరాజ్, తబ్రేజ్ షంసి రూపంలో ఇద్దరు స్పిన్నర్లను ఎంపిక చేయగా.. ఐడెన్ మార్క్‌రమ్ సహాయం చేయనున్నాడు. లుంగీ ఎన్గిడీ, అన్రిచ్ నోర్జే, కసిగో రబాడా, ముల్డర్ ఫాస్ట్ బౌలర్ల కేటగిరిలో ఎంపిక చేసింది.

**ఛాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా జట్టు**

టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డీ జోర్జి, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్‌రమ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎన్గిడీ, అన్రిచ్ నోర్జే, కగిసో రబాడా, ర్యాన్ రికెల్టన్, తబ్రైజ్ షంసి, ట్రిస్టన్ స్టబ్స్, రాస్సీ వాన్ డెర్ డస్సెన్.



# సినిమా


## డైరెక్టర్ త్రినాథరావు నక్కిన క్షమాపణలు



త్రినాథ రావు నక్కిన డైరెక్షన్‌లో సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం మజాకా. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రలో నటిస్తోంది. కాగా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో త్రినాథరావు నక్కిన చేసిన కామెంట్స్ ఇండస్ట్రీ సర్కిల్‌లో తీవ్రదుమారం రేపాయి.ఈవెంట్‌లో త్రినాథ రావు నక్కిన మాట్లాడుతూ.. మన్మథుడు సినిమా తర్వాత అన్షుఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉందంటూ.. ఆమె ఫారిన్ నుంచి వచ్చాక సన్నగా ఉందని, కాదమ్మా తెలుగుకు సరిపోదు, కొంచెం అన్నీ ఎక్కువ సైజుల్లో ఉండాలని చెప్పా.. పర్లేదు ఇప్పుడు కొంచెం ఇంప్రూవ్ అయిందంటూ కామెంట్ చేశాడు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవడమే కాకుండా మహిళా కమిషన్ దృష్టికి కూడా వెళ్లింది.త్రినాథరావు వ్యాఖ్యలను సుమోటోగా సీక్వరించిన మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద.. త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా త్రినాథరావు ఎక్స్ వేదికగా క్షమాపణలు తెలియజేస్తూ వీడియో విడుదల చేశాడు.అందరికీ నమస్కారం..

ముఖ్యంగా మహిళలకు, అన్షుకు.. నా మాటల వల్ల బాధపడ్డ ఆడవాళ్లందరికీ నా క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను, నా ఉద్దేశ్యం ఎవరిని బాధ కలిగించడం కాదు తెలిసి చేసినా తెలియకుండా చేసిన తప్పు తప్పే మీరందరూ పెద్ద మనసు చేసుకొని నన్ను క్షమిస్తారని కోరుకుంటున్నానన్నారు.

## లేగదూడతో ధనుష్.. ట్రెండింగ్‌లో ఇడ్లీకడై పొంగళ్ పోస్టర్లు





కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న చిత్రం ఇడ్లీ కడై. డీడీ4గా వస్తోన్న ఈ చిత్రాన్ని ఆకాశ్ (డెబ్యూ) తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ లుక్, ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా పొంగళ్ కానుకగా స్పెషల్ పోస్టర్లను విడుదల చేశారు.ఒక పోస్టర్‌లో ధనుష్, నిత్యమీనన్ చేనులో నిలబడి వర్షంలో తడిసి ముద్దవుతుండగా.. మరో పోస్టర్‌లో తెలుపు రంగు చొక్కా, లుంగీలో మర్రి చెట్టు కింద లేగదూడను పట్టుకొని కూర్చున్నాడు. ఈ రెండు సినిమాలు సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. తిరు సినిమా తర్వాత ఈ ఇద్దరి కాంబోలో వస్తున్న ప్రాజెక్టు కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ధనుష్ దీంతోపాటు శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో కుబేరలో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. ధనుష్ మరోవైపు హిందీలో రాంజానా, అట్రాంగి రే తర్వాత ఆనంద్ ఎల్ రాయ్ డైరెక్షన్‌లో తేరే ఇష్క్ మే సినిమాను కూడా చేస్తున్నాడని తెలిసిందే.

## ఢిల్లీలో వేడుకలకు ప్రత్యేక అతిథిగా చిరంజీవి



తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ ప్రాంతాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. దేశరాజధాని నగరం ఢిల్లీలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఢిల్లీలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలకు ఏర్పాట్లు చేశారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవికి ఢిల్లీ నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలో చిరంజీవి ఇవాళ ఢిల్లీలో ల్యాండయ్యాడు ప్రధాని నరేంద్రమోదీ హాజరు కానున్న ఈ వేడుకలకు చిరంజీవి ముఖ్యఅతిథిగా సందడి చేయబోతున్నాడు. చిరంజీవి కూడా గతంలో కేంద్రమంత్రి (కాంగ్రెస్ తరపున)గా ఇక్కడి నుంచే విధులు నిర్వర్తించాడని తెలిసిందే.



## సైబర్ క్రైమ్‌ను ఆశ్రయించిన గేమ్‌ఛేంజర్ టీం

పైరసీపై గేమ్ ఛేంజర్ టీం సైబర్ క్రైమ్ విభాగాన్ని ఆశ్రయించింది. విడుదల రోజే పైరసీ రావడంపై గేమ్ ఛేంజర్ టీం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పైరసీ వెనుక 45 మంది ఉన్నారని చిత్రయూనిట్ ఫిర్యాదులో పేర్కొంది.నిర్మాతతోపాటు సినిమా టీమ్‌ను సోషలోమీడియాలో కొందరు బెదిరించారని.. అడిగిన డబ్బు ఇవ్వకపోతే పైరసీ లీక్ చేస్తామన్నారు. పైరసీని టెలిగ్రామ్, సోషల్ మీడియాలో షేర్ చేశారని గేమ్ ఛేంజర్ యూనిట్ ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అజిత్ కుమార్ విదాముయార్చి ట్రైలర్ అనౌన్స్‌మెంట్ టైం ఫిక్స్..!



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఒకటి. ఏకే 62గా వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ ట్రైలర్‌ను ఎప్పుడు లాంచ్ చేయబోతున్నారనే దానిపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఆరవ్ కీ మరో ముఖ్య పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ చిత్రంలో అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## దావూది సాంగ్‌ను దించేసిన బుడ్డోడు.. తారక్ రిప్లై ఇదే



సోషల్ మీడియాలో చిన్నారుల డ్యాన్స్ వీడియోలు తరచూ చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని వీడియోలు మాత్రం నెటిజన్లను కట్టిపడేస్తుంటాయి. అలాంటి వీడియోనే ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తారక్ నటించిన దేవర సినిమాలోని దావూది సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే ఇదే పాటకు ఓ స్కూల్ ఈవెంట్‌లో ప్లే చేశారు.చిన్నారులంతా కలిసి డ్యాన్స్ చేయగా.. అందులో ఉన్న ఓ బుడ్డోడు మాత్రం దావూది సాంగ్‌కు చాలా స్టైలిష్‌గా డ్యాన్స్ చేసి ఔరా అనిపిస్తున్నాడు. విద్యార్థులంతా దావూది స్టెప్పులేస్తుంటే అందులో ఉన్న ఓ చిన్నోడు.. మధ్యలో ఉన్న బుడ్డోడికి బ్లాక్ గాగుల్స్ ఇచ్చాడు. ఇంకేంటి ఆ గాగుల్స్ పెట్టాక మరింత చెలరేగిపోయాడు. ఈ వీడియో నెటిజన్లను కట్టిపడేస్తుంది.ఇక ఈ వీడియో తారక్ కంటపడటంతో ఇంప్రెస్ అయ్యాడు. బుడ్డోడి డ్యాన్స్ చాలా ముద్దుగా ఉందంటూ రిప్లై ఇచ్చాడు తారక్. ఇప్పుడీ వీడియోతోపాటు తారక్ ఇచ్చిన రిప్లై నెట్టింట హల్ చల్ చేస్తోంది.

## పలుకరించవేంది ఓ దొరా..

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహించిన జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంటోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారని తెలిసిందే. ఇందులో రాంచరణ్, అంజలి పోర్షన్‌కు సంబంధించిన అప్పన్న, పార్వతి పాత్రలు సినిమాకే హైలెట్‌గా నిలిచాయని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది.తాజాగా ఈ క్రేజీ కాంబోలో వచ్చే అరుగు మీద వీడియో సాంగ్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. అలికి పూసిన అరుగు మీద కల్కి సుందరినై కూసుంటే.. పలుకరించవేంది ఓ దొరా అంటూ అప్పన్న కోసం పార్వతి పాడుతున్న పాట ప్రోమో మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకోవడమే కాదు.. అప్పన్న, పార్వతి ఎమోషనల్ జర్నీ మూవీ లవర్స్‌ను భావోద్వేగానికి లోను చేస్తుంది. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను ఎస్ థమన్, రోషిని జేకేవీ పాడారు. ఈ వీడియో సాంగ్ ప్రోమోపై మీరూ ఓ లుక్కేయండి మరి.ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు.




## హార్దిక్ పాండ్యాతో జాన్వీ కపూర్ డేటింగ్..? నిజమేంటంటే..?

క్రికెటర్ హార్దిక్ పాండ్యా, స్టార్ నటి జాన్వీ కపూర్‌డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. అందుకు కారణం ఇద్దరూ చనువుగా ఉన్న ఫొటోలు వైరల్ కావడమే. వీరిద్దరూ కలిసి ఇటీవలే మాల్దీవుల్లో విహరించినట్లు ఆ ఫొటోలను బట్టి తెలుస్తోంది. జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించారు.ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు హార్దిక్ – జాన్వీ పీకల్లోతు ప్రేమలో ఉన్నారంటూ మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. దీంతో రంగంలోకి దిగిన నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ ఫొటోలు నిజం కాదని తేల్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్‌చేసినవిగా తేల్చింది. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ వచ్చిన వార్తలు కేవలం పుకార్లు మాత్రమే అని స్పష్టమైంది.కాగా, హార్దిక్ పాండ్యా ఇటీవలే తన భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తన దృష్టిమొత్తం కెరీర్‌పైనే పెట్టాడు. ఇక జాన్వీ కపూర్ వరుస బాలీవుడ్ ప్రాజెక్టులతోపాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా మారిపోయింది.



## బాలకృష్ణ కెరీర్ బిగ్గెస్ట్ ఓపెనింగ్..

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన డాకు మహారాజ్ థియేటర్లలో సందడి చేస్తోంది. బాబీదర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కిన ఈ మూవీ జనవరి 12న (ఆదివారం) ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాగా సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా వరల్డ్ వైడ్‌గా ఓపెనింగ్ డేన డాకు మహారాజ్ రూ.56 కోట్లు వసూళ్లు రాబట్టింది.బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ కావడం విశేషం.డాకు మహారాజ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలువడం ఖాయమని తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. మరి రాబోయే రోజుల్లో బాలకృష్ణ వసూళ్ల పర్వం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషించారు.ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కించారు.



Printed, Published and Owned by VELLENKI JAYAPAL REDDY, Printed at M/s KAKATIYA PRINTERS, H.No: 24-91/72/1, Block No. 29, Plot Nos. 72,73 and 74, Laxminarayana NagarIDA Uppal, Uppal Mandal, Medchal-Malkajigiri Dist. Telangana- 39. Published at H.No: 3-125/92/86, Anaghapuri Colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajigiri Dist. Telangana- 92,
Editor: VELLENKI JAYAPALREDDY, Cell: 9133445456,9346984911, RNI NO : TELTEL/2023/84471,
Website: www.nedudailynews com, e-mail: vellenkijayapalreddy@gmail.com.